# HANNA KRUPA ®


Christian Devotional Monthly Magazine

సంపుటి : 11 సంచిక : 3


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంద్రూస్ దావల, గుంటూరు | 4 |
| రెవ.ఆర్.ఆర్.కె.మూర్తి | పి.వి.దేవకరుణమ్మ, చీమకుర్తి | 6 |
| సువార్తికుడిగా జాన్‌దేవిడ్ | అరుణ్‌కుమార్ కె. మహంతి, సి.హెచ్.పేట | 8 |
| ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు | శ్రీమతి రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 10 |
| సెప్టెంబరు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 11 |
| విశ్వాసంలో ... | కొడవటికంటి | 12 |
| క్రీ॥శే॥వై.యస్.చిన్నకొండారెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి , పులివెందుల | 16 |
| బీదలను కటాక్షించువాడు... | బి.ఇశ్రాయేలు, వారి సహచరులు | 18 |
| సాక్ష్యము | శ్రీ నిమ్మగడ్డ సాలమన్‌రాజు, విజయవాడ | 20 |
| నాట్యము తరువాత ఇవాన్ | లియో టాల్‌స్టాయ్ | 24 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు, నెల్లూరు | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు సెల్ : 9866716506

మత్తయి సువార్త ఇఅవై నాలుగు మొదలు యేసుప్రభువు యుగాంతమును గూర్చి మాట్లాడుతూనే ఉన్నాడు. మొదట ఆయన రాకడ గురించి, అంత్య క్రీస్తును గురించి, వదంతులను గురించి నమ్మకమైనవాడును బుద్ధిమంతుడైన దాసుడెవడు? అని అడిగాడు. తరువాత దివిటీలు పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యలను గురించి తరువాత దేశాంతరము వెళ్తూ తన దాసులకు తన ఆస్తిని పంచి ఇచ్చిన ఒక మనుష్యుని గురించి చెప్పిన తర్వాత మనుష్య కుమారుడు అంటే యేసుప్రభువే స్వయముగా తన మహిమతో దిగివచ్చి మహిమగల సింహాసనము మీద కూర్చుండి –

ప్రపంచము పుట్టినది మొదలుకొని ఇంతవరకు భూమిమీద నివశించియుండిన మానవాళిని లింగబేధము లేకుండా ఒకచోట పోగుచేసి నీతిమంతులను... అన్నాడు. అబ్రాహాము తన ఏకైక కుమారుని బలి ఇచ్చేటప్పుడు నమ్మాడు కనుక అతను నీతిమంతునిగా లెక్కించబడ్డాడు. ఇక్కడ అయితే మన పొరుగువానితో మనకు కలిగివున్న సంబంధాలను బట్టి నీతిమంతులముగా తీర్చబడి పరలోక రాజ్యములో ప్రవేశిస్తు న్నాము.

సాటిమనిషిని వారి అవసరాలలో మనం ఆదుకొనిన విధమునుబట్టి మనము ఇతరులకు చేసే సహాయం వెనుక మన హృదయం ఏ రీతిలో ఉన్నదో దానిని దేవుడు ఎరుగును. నీతిమంతులముగా తీర్చబడినవారు, మనం దేవుని పేరుమీద ఇతరుల కష్టాలలో అవసరతలలో పాలు పొందుతున్నాము, భారమేమి లేదు. తోటిమనిషి ఆకలి గుర్తించే హృదయం దాహంను గుర్తించే మనసు వస్త్రహీనత చెరసాలలో ఉండవలసిన పరిస్థితిని పరదేశిగా జీవించవలసిన బాధను అర్ధం చేసుకొని అందుకు దేవుడు ఒప్పుకొనే పద్ధతిని బట్టి వారు పరలోక రాజ్యమునకు వారసత్వం నిలుపుకొనే హృదయం కలవారు.

ఈ నీతిమంతులను దేవుడు చూస్తున్నాడు. పరలోక రాజ్యం లభిస్తుందని అలా చేయలేదు. కాని ఇతరుల అవసరాలు కష్టాలు చూసి హృదయం ద్రవించే మంచి అలవాటు కలిగి ఇతరులను ఆదరించారు. ఏమాత్రం స్వార్ధ చింతన లేని హృదయాలు. ఓల్డేజి హోంలు, అనాధ శరణాలయాలను ఏర్పాటు చేయడం వెనుక ఉన్న మన హృదయము యేసుకు తెలుసు.

ఇచ్చే గుణం ఒక తర్ఫీదు. అది అలవాటుగా మారిందాక ప్రాక్టీసు చెయ్యాలి. ప్రభువు ఓ రోజుకు ఎన్నిసార్లు బైబిలును చదువావని, ఎన్నిసార్లు ప్రార్ధన చేశావని దేవుని కుడిపార్శ్వములో చేరటానికి ఈ లోకములో మనం ఎన్ని బైబిలు డిగ్రీలు సంపాదించామని ఎన్ని మీటింగులు కష్టపడి డబ్బుఖర్చుచేసి సాగించామని కాదు గాని, ఆసమయములో ఎందరు నిరుపేదలు అవమానించబడ్డారో ఎందరు వస్త్రహీనులు పరిగణలోకి రాకుండినారో ప్రభువు చూస్తున్నాడు.

ధనవంతుడు – లాజరు ఉపమానములో కూడా ధనవంతుడు నిత్యనరకాగ్నిలో పడుటకు కారణం? మనకు తెలుసు.

అసలు ఈ విషయం ఆలోచిస్తే ప్రతిరోజు మన దగ్గరకు వచ్చే ఆకలిగొనినవారు దప్పిగొనినవారు వస్త్రహీనులు చెరలో ఉన్నవారు వస్త్రహీనులు, మనం పరలోకమునకు వెళ్ళే నీతిమంతులముగా మనం దేవుని దృష్టిలో పడుటకు లేక పరలోకములోకి మనం ప్రవేశించటానికి మెట్లవంటివారు.

తన దగ్గరకు పరుగెత్తి వచ్చి మోకాళ్ళూనిన ఒక అధికారితో ప్రభువు బీదల సంగతి ముందు విచారించి తర్వాత నా వద్దకు రా! అన్నాడు గొఱ్ఱెల గుంపు చేరాలంటే మనకు నిజంగా అశవుందా? లేదా? అనే సంగతి ప్రభువు చూస్తున్నాడు. మనం ప్రభువును యదార్ధంగా ప్రేమించిన వారమైతే మనలో ధాతృత్వం దానంతట అదే పుడుతుంది. దానికి మూలం క్రీస్తుయేసుకు కలిగిన మనస్సు మీరును కలిగియుండుడి.

ఆ బీదవిధవరాలు తన జీవనమంతయు.... వేయుటకు కారణం ఆమె దేవుని ప్రేమించినది. అందువలన ఆమె తనస్థితి రేపటి తన ఆధారం మరిచిపోయి దేవుడు తన విషయం జాగ్రత్త తీసుకొంటాడు అని నమ్మింది. దేవునియందలి విశ్వాసాన్ని క్రియలద్వారా చూపించుట అంటే తనకు కలిగిన దంతయు అనగా తన జీవనంతయు వేయుట.

ఈ మాటకు మనలను మనం ఓదార్చుకునే విధంగా కామెంటు, వ్యాఖ్యానము చేసుకొన నవసరములేదు. ఆమె రెండు కాసులు వేసింది. ఆమెకు రెండు కోట్ల రూపాయలు ఉన్నా అదంతా ఆమె వేసేదే! అని ప్రభువుకు తెలుసు.

మన ఇంటి గడపలోపల నివశిస్తున్న మనష్యులమీద ఉన్న ప్రేమకి మన ఇంటి గడప అవతల ఉన్నవారిని ప్రేమించే పద్ధతికి వ్యత్యాసము లేకుండా మనలను చేయగలవాడు మనప్రభువు ఒక్కడే!

# విలియం కేరి - మహనీయ జీవితం 5

రచన – ఆంద్రూస్ దావల

కేరికి ప్రకృతి ఒక విద్యాలయం. ప్రకృతిలోని ప్రత్యేకతలు ఆయన పాఠ్యగ్రంధాలు. మానవులతో పాటు సర్వజీవరాశి తన సహధ్యాయులు. వాటితోనే స్నేహం కట్టి, మమతానురాగాల మైత్రీబంధం ఏర్పరచుకుంటాడు.

ఎన్నో దశాబ్దాల తరువాత విలియంకేరి సిరంపూర్ లో నిర్మించుకున్న సెమినరీ ఆవరణ, ఒక మిని ప్రకృతిగా చూపరులకు సాక్ష్యాత్కరిస్తుంది.

ప్రకృతి అందాలతో కేరికున్న అనుబంధం ఆ ఆవరణలో ఆవిష్కరింపబడుతుంది. ఆ సంయవనం సహజ సిద్ధమని విలియం కేరి ఉద్దేశ్యం.

పుస్తక పఠనంలో కేరికున్న మక్కువ ఆయన పుస్తక సేకరణలోనూ, వాటిని క్రమబద్ధంగా అమర్చుకోవడంలోనే కనిపిస్తుంది. ఆకలితో అలమటించడానికైనా సిద్ధపడతాడు గాని అగుపించిన కొత్త పుస్తకం ఖరీదు చేయడానికి ఏ మాత్రం వెనుకాడేవాడు కాదు. తనకు నచ్చిన పుస్తకం, తాను చదువదగిన పుస్తకం ఎవరి దగ్గరున్నా, వారిని గోజాడి తెచ్చుకుని ఆమూలాగ్రంగా ఒకటికి పలుమారు చదివి, తిరిగి అప్పగించేవాడు. స్వంతమయిన పుస్తకాలు గదినిండా పరుచుకుపోయేవి. భవిష్యత్తులో సాహితీవేత్తగా, వేదాంతిగా, ఆధ్యాత్మిక ఋషిగా పండితుడిగా, బహుబాషా కోవిదుడిగా ఎదగడానికి ఆయన పఠనాశక్తి ఒక పెట్టుబడి.

14వ ఏటనే సైన్స్, చరిత్ర, సాహసయాత్రలు ఇతివృత్తాలుగా గల గ్రంధాల్ని ఔపాసన పట్టాడు. ఎక్కడో ఒక లాటిన్ డిక్షనరీ దొరికితే దాన్నాధారంగా పెట్టుకొని లాటిన్ భాష నేర్చుకోవడం ప్రారంభించాడు. అందులోని అనేక పదాల్ని వాటి నిర్వచనాల్ని కంఠస్థం చేశాడు. ఒక పండితుణ్ని బ్రతిమాలి తెచ్చుకున్న ఒక లాటిన్ గ్రామర్ పుస్తకంతో ఆ భాషలో పాండిత్యం సముపార్జించుకున్నాడు. గ్రీకు పుస్తకాలు సేకరించి, థామస్ జోన్స్ అనే స్నేహితుని సహాయంతో ఆ భాష నేర్చుకున్నాడు. ఆ ఏరియాలో పనిచేస్తున్న పాదిరీల ప్రాపకం సంపాదించి హీబ్రూభాషలో ప్రాధమిక జ్ఞాన మలవర్చుకున్నాడు.

ఏనాటిదో, తన తల్లి దగ్గర పడున్న డచ్ పుస్తకం పారాయణం చేస్తూ, ఆ భాషలో మెళకువలు తెలుసుకున్నాడు. ఫ్రెంచి పండితులకోసం చుట్టుప్రక్కలంతా గాలించి, వారి శిష్యరికంలో ఫ్రెంచిభాష నేర్చుకున్నాడు. భాషలు నేర్చుకోవడంలోని అసాధారణ నైపుణ్యం, విలియం కేరికి బాల్యం నుండి పొందిన వరప్రసాదమని చెప్పుకోవాలి. వివిధభాషల్లో ప్రావేశికయోగం సిద్ధించాక, ఆ భాషల్లోని ప్రత్యేకతలు, నిగూఢభావసంపత్తులు ఆయన మిషెనరి ఉద్యమానికి బైబిలు అనువాదాలకెంతగానో ఉపకరించాయి. పుస్తకపఠనానికిగాని, భాషలు నేర్చుకోవడంలోగాని విలియం కేరి పేదరికం అతనికేనాడూ ఆటంకం కాలేదు.

ఇరవై ఎనిమిదవ ఏడు ప్రవేశించేనాటికి కేరి బూట్లు కుట్టడంలో సిద్ధహస్తుడయ్యాడు. అదే ఉపాధిగా చేసుకుని ఆ వృత్తి చేసుకోవడానికి తన గ్రామానికి 9 మైళ్ళ దూరంలో ఉన్న హేకిన్ పట్టణానికి కాలినడకన వెళ్ళి వచ్చేవాడు. అలాగే కొంతకాలం అవస్థపడుతూ, ఆ తరువాత తన యజమాని క్లార్క్ నికొల్సన్‌ను బ్రతిమాలి వారానికి సరిపడే ముడిసరుకు ఇంటికే తెచ్చుకొని ఇంటి దగ్గర రేయింబవళ్ళు శ్రమించి పాదరక్షలు తయారుచేసి, వాటిని వారానికోమారు యజమానికప్పగించి, అలా వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించుకునేవాడు.

యజమాని కోపిష్ఠి, చిన్న పొరపాట్లకే ఉద్రేకపడిపోతూ పనివారితో చిర్రుబుర్రులాడేవాడు. తప్పుచేసినా, చేయకున్నా తరచూ కార్మికుల్ని అదమాయిస్తూ కోప్పడుతుంటే కార్మికులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని ఆయన నమ్మకం. యజమాని కోపాన్ని సహనంతో జీర్ణించుకోవడం ఒక సాధనగా అలవాటు చేసుకున్నాడు. అది కేరికి లాభదాయకమే అయింది. తన ఉద్యమంలో ఆ సహనం ఎంతగానో అవసరమయింది. అలవర్చుకున్న సహన స్వభావంతోనే భావిజీవితంలో ఎదురైన ఎన్నో ఒడుదుడుకులకు తట్టుకోగలిగాడు. చుట్టూతా కొనదేలిన ముళ్ళున్నా, కఠినమైన వాటి ఆగడాలను భరిస్తూనే, నానాటికి కళాత్మకమైన శిల్ప సౌందర్యాన్ని సంతరించుకుని వెలిగే గులాబి పూవులా విలియం కేరి కటిక దారిద్ర్యంతో సతమతమవు

తూనే తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుని మహనీయతలే పరిక రాలుగా తన భావి జీవితానికి రూపకల్పన చేసుకున్నాడు. తన శ్రమైక బ్రతుకుతో కష్టాలకడలినీదుతూనే విలియంకేరి యేసుస్వామిని తన జీవిత పయనంలో ఆవిష్కరించు కున్నాడు.

ప్రభువైన యేసు ప్రబోధ సత్యాలకు ఆకర్షింపబడేవి నిరుపేద గుండెలే, పేద కుటీరాల మధ్యనే ఆ స్వామి సువార్త ఆసక్తిదాయకంఘా ప్రభలుతుంది. అణుకువకు అలవాలమైన హృదయాల్లోనే విశ్వాసం స్థిరపడుతుంది. జీవిత ప్రభావితం లోనే కష్టాల కడలిని ఈదినవారిలోనే సేవానిరతి చోటు చేసుకుంటుంది.

యూరప్ దేశాల్లో ఆధునికతకు ఆసరాగా పారిశ్రామిక విప్లవం విస్తరిస్తూ, భక్తి విశ్వాసాలకు విఘాతం కల్పిస్తున్న దినాలని, కుహనా నాగరికతకు, మత విశ్వాసానికీ మధ్య జరిగే నిరంతర సంఘర్షణలో, పాపాంధకారం నలుదిక్కులా ఉప్పెనలా ముంచెత్తుకొస్తుంటే, ఆ చీకట్లను పారదోలడానికి ఆనాడు వెలిగించిన చిరుదివ్వె విలియం కేరి. ఆ దివ్వె

బలం పుంజుకోడానికి
ఇంధనం కూర్చుకోడానికి
వెలుగులు సంతరించుకోడానికి
కాంతి పుంజాల్ని విరజిమ్మడానికి

ఎంతో కాలం పట్టలేదు. ఉవ్వెత్తురేగిన ఓపిక నశింపలేదు. భక్తి ఒక వరం. దాని భావ విస్తరణ ఒక కళ. ఆ కళాకారుడు గా విలియంకేరి ఎదుగుతున్నాడు.

విలియంకేరి తల్లిదండ్రులు సాంప్రదాయ క్రైస్తవులు. ఇంగ్లాండ్ రాచరికపు విశ్వాసమైన ఆంగ్లికన్ మత శాఖకు చెందినవారు. ఆ మతశాఖ ఆచారాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి మసలుకుంటామని బాహాటంగా ప్రకటించు కున్నవారు. కేరికూడా తన బాల్యదినాల్లో పితరుల ననుసరిస్తూ ఆ శాఖ సిద్ధాంతాలకను గుణంగా జరిగే కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. కాని, కొన్నాళ్ళకు తనతో పాటు పనిజేసే జాన్‌వాన్ అనే మిత్రుని ప్రభావంతో సంస్కరిత చర్చివేపు ఆకర్షితుడయ్యాడు. కాని, హేగిల్టన్ పట్టు వారిలో సంభవించిన ఒక విశిష్ట పరిమాణంతో విలియం కేరి జీవితం కొత్తమలుపు తిరిగింది. అక్కడ జరుగుతున్న ఉజ్జీవ కూటాలకు కేరి తన మిత్రునితో పాటు హాజరయ్యాడు. ఆ సమావేశాల ప్రసంగాంశం – హెబ్రీ 13:13.

"కాబట్టి మనమాయన నిందను భరించి శిబిరం వెలుపల ఆయన యొద్దకు వెళ్ళెదము."

మనమీదకు నిందలెన్ని వచ్చిపడినా వాటిని లక్ష్య పెట్టక, ఆ నిందల్నే మోసుకుని శిబిరం వెలుపల నిలబడి యున్న ఆయన సాన్నిధ్యం చేరుకుందామనేదే సందేశ సారాంశం. పచ్చిచెట్టుకు సునాయాసంగా దిగిబడే ఇనుప మేకు చందాన పరిపక్వమవుతున్న కేరి హృదయంలో ఈ సువర్తమానం శక్తివంతంగా చొచ్చుకుపోయి స్థిరపడింది. విపరీతంగా విలియం కేరిని ప్రభావితం చేసింది.

ఆంగ్లికన్ చర్చిని శాశ్వతంగా విడనాడి రిఫర్మేషన్ చర్చిలో సభ్యుడయ్యేందుకు. 1779వ సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన ప్రయత్నాలు సాగించి, 1783వ సంవత్సరం జూన్ 5వ తేదీన మేన్ నదిలో రెవ. జాన్ ఐలండ్ చేతుల మీదుగా బాప్తీస్మం స్వీకరించి రిఫర్మేషన్ చర్చి సభ్యుడుగా నమోదయ్యాడు.

బాప్టిస్ట్ మతశాఖకు చెందిన అభిషక్తుడు రెవ. రాబర్ట్ హార్వే వ్రాసిన " సీయోను ప్రయాణీకుల కుపయుక్త మయిన గ్రేట్‌కంపానియన్" అన పుస్తకాన్ని పలుమారు శ్రద్ధగా చదివి, తన పరిచర్య కన్వయించుకున్నాడు. జాన్ బన్యన్ వ్రాసిన "యాత్రికుని ప్రయాణం" అనే పుస్తకాన్ని మనసారా పారాయణం చేసి అందులోని,

1. జీవిత గమనంలో అడ్డుపడే ఆటంకాల్ని ఎలా అధిగమించి ముందుకుసాగాలో,

2. పట్టుదలకు ప్రత్యామ్నాయ లక్షణమైన సంకల్ప బలాన్ని ఎలా సాధించుకోవాలో,

3. అనుభవ జీవితం, విజయవంతం, పవిత్రమూ అయే క్రైస్తవ జీవితానికి మార్గాలేవో ఆ గ్రంధ పఠనం ద్వారానే విలియంకేరి నేర్చుకున్నాడు. ఆ లక్షణాలను దినచర్యకు అన్వయించుకుని అవే జీవిత గమనానికి ధర్మ సూత్రాలుగా మార్గదర్శకాలుగా ముందుకుసాగాడు. పలుమార్లు ఆ గ్రంధాన్ని పారాయణం చేస్తూ తానెంతో మేలు పొందినట్లుగా ఆయనే స్వయంగా చెప్పుకున్నాడు. ఆ గ్రంధాన్నభినందిస్తూ కేరి వ్రాసుకున్న నోట్స్, ఈనాటికి బ్రిస్టల్ ఆర్టిస్ట్ కాలేజిలో భద్రపరచబడింది.

# రెవరెండ్ రాయసం రాధాకృష్ణమూర్తి

**- పి.వి. దేవకరుణమ్మ**

దైవజనుడైన ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి గారిని దేవుడు మనదేశానికి, రాష్ట్రానికి, ప్రపంచమంతటికి చీకటిలో ఉన్నవారిని వెలుగులోనికి, సత్యములోనికి నడిపించుటకును, ఏకైక నిజ దేవుని తెలుసుకొనుటకు దేవుడు ప్రసాదించిన వరమేగాని, మరొకటి కాదని ఘంతా పదముగా చెప్పదమైనది. క్రైస్తవ్యం ఒక కులానికి, మతానికి చెందినదని భ్రమపడుతున్న ఈ ప్రజల మనోనేత్రాలు తెరువజేయబడటానికి దేవుడు జరిగించిన గొప్ప ఆధ్యాత్మిక సంఘటన. ఆర్.ఆర్.కె. గారి వాక్య ప్రచారం ద్వారా ఎందరో 'యేసుక్రీస్తు అందరికి ప్రభువు' అని తెలుసుకొని రక్షింపబడునట్లు 'స్పందన' పత్రికలలో సాక్ష్యమిస్తున్నట్లు తెలుసుకొంటున్నాము కదా! ఇందును బట్టి నా ఆలోచన తెలియజేయడ మేమంటే నేను చీమకుర్తిలో 1969 - 1974 వరకు మెయిన్ స్కూల్ నందు హెచ్.యం.గా ఉద్యోగం చేసాను.

ఒక రోజు స్కూలు నుండి వచ్చి మధ్యాహ్నం భోజనం అయిన పిమ్మట మంచముపై పడుకొని పైకి చూస్తూ ఆలోచిస్తున్నాను. ప్రభువుతో మాట్లాడుతున్నాను. నాకు కూడా తెలియదు. ఇక్కడ క్రైస్తవులను దళితులు లేక హరిజనులు అంటారని. ఎందుకంటే నా స్వస్థలం రాయలసీమ, అనంత పురం, సి.యస్.ఐ. సంఘం లేక చర్చ్‌కి సంబంధించినవారము. ప్రొటెస్టంట్ వారము. చిన్నప్పుడే చిలకరింపు బాప్తీస్మము. అంటే యేసుప్రభువు ఎనిమిదవ రోజున సున్నతి పొంది నామకరణం చేయబడినట్లు మేము కూడా యూదులవలె నిష్టాగరిష్టులము. చిలకరింపు తర్వాతే నామకరణం చేయబడతాము. ప్రతిష్టింప బడిన వారము. అన్యులం కాదు. ఇక వేరే బాప్తీస్మము ఉండదు. అలాగ మేము క్రైస్తవులం. మాకు ఏ కులం ఉండదు. చిన్నప్పటి నుండియే పరిశుద్ధ గ్రంథం ముఖ్యమైనది. మేము ఒ.సి.లకు చెందినవారం. ప్రతి ఆదివారం చర్చ్‌కి తప్పకుండా వెళ్తాము. దశాజ్ఞలు, కొండమీద ప్రసంగం, ప్రభువు ప్రార్థన కీర్తన 1:23లో ఇవన్నీ బాల్యము నుండే కంఠత. బైబిలు గ్రంథము నుండి ఎన్నో కథలు, ఆదికాండము నుండి తల్లిదండ్రులు నేర్పుతారు. అమ్మ, నాన్నలిద్దరు రిటైర్డ్ టీచర్స్. క్రమముగా భక్తిగా భయభక్తులతో పెంచబడినవారము. ఆదివారం పాస్టర్‌గారు లేనప్పుడు నాన్నగారే వాక్య పరిచర్య చేసేవారు. పాడేవి ఆంధ్రక్రైస్తవ కీర్తనలు. దురలవాట్లు గానీ, దుర్వ్యసనాలు గాని మా కుటుంబంలో పనికిరావు. ఇంకా చెప్పాలంటే మేమే నిజక్రైస్తవులం. క్రీస్తును ధరించినవారం - నీతిసూర్యుడైన దేవుడు క్రీస్తే.

ఈ ప్రాంతానికి వివాహాన్ని బట్టి నేను రావలసి వచ్చింది. కీర్తన 40:2,3 ప్రకారం మోసపోయి, తెలియక చేసుకున్నందుకు అష్టకష్టాలు లోనైతిని. వివాహమవగానే అతడు తాగుడుకు, వ్యభిచారానికి లోనైనవాడని తెలుసు కొంటిని. వాళ్ళెవరో, మనమెవరో, మా అమ్మనాన్నగారు (తెల్పిరి)వద్దని తెల్పిరిగాని నేనిష్టపడినందున కాదనలేక పోయిరి. ఇక కాదనలేక, చేసేదిలేక ప్రభువే నా సమస్తమని ప్రభువును ఆనుకొని జీవించుచూ నా బిడ్డలను దేవుని భయములో పెంచగల్గుచుంటిని.

1957లో మా పెళ్ళైనది. ఆయనను చేసు కున్నందుకు పల్లెటూరులో ఒక చిన్న పల్లెలో అంటరానివారిగా ఉండినారు. వేము నాలుగైదు తరాలనుండి, క్రైస్తవులముగా ఉండి మొత్తం ఫీజులు కట్టి చదివినవారము. మాది పెద్దకుటుంబము. ఆరుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. నేను ఏడవదానను. ఏడు సంపూర్ణ సంఖ్య. అందరూ రక్షించబడినవారే. బ్రాహ్మణులకు సమానం. క్రీస్తే బ్రాహ్మణుడు. మా గృహమునందు ప్రార్థన, వాక్య పారాయణం ఉంటుంది. మా ఇంటిలోని పద్ధతులకు, వీరి పద్ధతులకు తూర్పు పడమరంత వ్యత్యాసం. ఎప్పుడూ త్రాగుడూ, త్రాగి త్రాగి ఒకటే అల్లరి. నేను బైబిలు చదువుకున్న, ప్రార్థన చేసుకున్న నచ్చదు. ఎన్నో దెబ్బలకు, హింసలకు, కష్టాలకు, తిట్లకు గురయితిని. నా ప్రభువు నాకు తోడుగా ఉండి అన్ని విధములుగా కాపాడబడితిని.

బదిలీవలన పది సంవత్సరాలకు బయటికి రాగల్గితిని. ఆ పల్లె సొదొమ గొమొఱ్ఱా వలె దగ్ధమైనది. ఆ పల్లెలో ఉన్న రోజులలోనే ఎడమప్రక్క రోకలితో తలపై, మరొకసారి కుడిచెవిపై వెనుకనుండి వచ్చి బాధగా చెవిలోని గూబ పగిలి గుమ్ అను శబ్దము, దమ్ములు పడి వినికిడి లేనితనము సంభవించినది. ఆ బలహీనతలే అధికమైనది ఇప్పుడు.

ఇది అప్పటి మాకుటుంబాల పరిస్థితులు. అందుకని ఆ రోజు చీమకుర్తిలో మంచముపై పడుకొని ఇంటి పైకప్పు చూస్తూ ప్రభువుతో "ప్రభువా! నీవు రాజులకు రాజువు, ప్రభువులకు ప్రభుడవు, సృష్టికర్తయైన దేవుడవు. ఇంతగొప్ప దేవుడవైన మిమ్ములను క్రైస్తవులంటే దళితుల దేవుడంటారు. క్రిస్టియన్స్ అంటేనే యం.డి.లంటారు అని ప్రశ్నవేసు కుంటున్నాను. అందుకేనేమో! మిమ్మును లోకస్తులు, అన్యులు నిజదేవుడవని తెలుసుకొనలేకుండా ఉన్నారు. ఒక బ్రాహ్మణుడు గాని, మిమ్మును నమ్ముకొని వాక్యం బోధిస్తుంటే ఎంతమంది మిమ్మును ఆకర్షించుకుందురో గదా! నమ్ముకొని రక్షించ బడుదురో గదా అని అట్లు ఆలోచిస్తూ ఇంకా ఏవేవో తలపోసుకుంటూ లేచి తిరిగి స్కూలుకి మధ్యాహ్నం వెళ్ళిపోయాను.

1976వ సంవత్సరం మద్దులూరు బదిలీ అయింది. అక్కడ ఒకరోజు స్కూలు నుండి సాయంత్రం ఇంటికి వచ్చాను. వంటింటిలో ఉన్నాను. ఆ సాయంత్రం రేడియో పెట్టారు. మొదలయింది. మా అమ్మాయిలు రేడియోలో వాక్యం వస్తుందని చెప్పారు. నేను వెంటనే వెళ్ళి రేడియోకు దగ్గరగా ఉండి, చెవు దగ్గర పెట్టుకున్నాను. నా పేరు ఆరోగ్యమూర్తి చెబుతున్నారు. ఎవరో ఆరోగ్యమూర్తి అని సరిగా విన్నాను. మాది గోవిందపురం. నాపేరు ఆర్.ఆర్.కె. మూర్తి. రాయసం రాధాకృష్ణమూర్తి. బ్రాహ్మణులం అని ఇంకా చెప్పినారు. అప్పుడు నాకు చీమకుర్తిలో నేను ప్రభువు దగ్గర చేసిన ఆలోచన, విజ్ఞాపనకు, ఇది జవాబని గ్రహించి ప్రభువునకు స్తోత్రములు చెల్లించినాను. దేవుడే నాప్రార్థన ఆలకించి మూర్తిగారిని తన సేవకొరకు ప్రత్యక్ష పరచుకొన్నాడని నా విశ్వాసం. తరువాత ఉత్తరాల ద్వారా పరిచయం ఏర్పడింది. ఐదు సంవత్సరాలు బైబిలు గ్రంథాన్ని వ్యాఖ్యానం చేశారు. అప్పుడు వింటూ ఎన్నో పాఠాలు మేము నేర్చుకున్నాము. అప్పటికీ సంతనూతలపాడు (1979) ట్రాన్స్ఫర్ అయి వచ్చినాను. అక్కడ 9 సంవత్సరాలు ముగిసింది. 1989, అక్టోబరు రిటైర్డ్ అయ్యాను. తర్వాత చీమకుర్తిలో దేవుడు ఒక గృహము ఇచ్చాడు. 1989, డిసెంబరు అక్కడ చేరాము. మా పెద్దబ్బాయి క్లెమెంట్ జోన్స్ బాబుకు వివాహం ఏర్పాటైనది. ఆచార్య ఆర్.ఆర్.కె.మూర్తిగారిని రమ్మని కోరుతూ నేను ఉత్తరం వ్రాశాను. ఆల్‌రైట్, తప్పకుండా వస్తానని తెలిపి బ్రదర్. దేవదానం, ఆర్.ఆర్.కె. అన్నయ్యగారు వచ్చి పెండ్లి చేశారు. ఆయన తగ్గింపు, నిరాడంబరత్వం, ప్రేమ, నెమ్మదితనం, నాకు ఎంతో నచ్చాయి. దేవునికి స్తోత్రములు. ఆయన ఇప్పుడు మహిమలో ఉన్నారు. శ్రీమతి గారున్నారు. ఒకనాడు రక్షించబడిన వారందరు అక్కడ చూస్తారు. ఈ విధంగా ఆయన తోటి నా ఆధ్యాత్మిక అనుభవం. దేవుడు మనలందరిని సమృద్ధిగా దీవించి ఆశీర్వదించును గాక!

మరొక విషయం – బ్రాహ్మణ్యం క్రీస్తుకు దూరంగా ఉండిపోవడం, నాకు ఎముకలు విరిచినంత బాధ కలిగి స్తుందని, ఇంతటి ఆధ్యాత్మిక సంపత్తు క్రీస్తులో ఉంటే లేని పోని అపోహలతో క్రీస్తును తిరస్కరించటం సబబు కాదని, 'దైవజనులు ఆఱ్.ఆర్.కె. మూర్తుగారు తన సాక్ష్యంలో వ్రాశారు. ఇది ఎంతో గొప్ప ఆధ్యాత్మిక సత్యం. ఇందును బట్టి టి.వి.లలో రేడియోలలో గొప్ప సభలలో, దైవజనుని వాక్య ప్రచారం ద్వారా అనేకులు విని, చూచి 'వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును' రోమా 10:17 అను వాక్యం నెరవేర్చబడి ఎందరు క్రీస్తును నమ్ముకొని రక్షించబడి మహిమలోనికి వెళ్ళియుంటారో గదా! గనుక ఇది ఒక గొప్ప రక్షణ కార్యమేగాని మరొకటి కాదు.

గనుక ఆర్.ఆర్.కె. అన్నయ్యగారు ఎంత ధన్యులో! ఇందును బట్టి నా ఆలోచన, నా ఉద్దేశ్యము, నా విజ్ఞాపన దేవుని కిష్టమై, ఆయన చిత్తమై నెరవేరిందని నాకెంతో సంతోషము. ప్రభువుకు స్తోత్రములు!

# సువార్తికుడిగా జాన్ డేవిడ్

**అరుణ్‌కుమార్ కె. మహంతి, డైరెక్టర్, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్**

"నేనైతే మరియొకని పునాది మీద కట్టకుండు నిమిత్తము ఆయనను గూర్చిన సమాచారమెవరికి తెలియజేయబడలేదో వారు చూతురనియు, విననివారు గ్రహింతురనియు, వ్రాయబడిన ప్రకారము క్రీస్తు నామమెరుగని చోట్లను సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనైయుండి ఆలాగున ప్రకటించితిని" (రోమా 15:20,21) "దేవుని కృపాసువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుట యందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని..." అపో.కా. 20:24

సహోదరుడు జాన్‌డేవిడ్‌గారు దాదాపు అర్ధ శతాబ్ధం పాటు చేసిన సువార్త పనిని గ్రంథస్తం చేయాలని చాలాకాలంగా ఆశించాము. ఆయన తన సువార్త సేవకు పెద్ద ఎత్తున ప్రచారం జరగడాన్ని అయిష్టపడుతూ సువార్త జీవితం ప్రారంభించారు. ఆయన పిలుపు గ్రామీణ సువార్త సేవకు, అధికభాగం ఆయనవి ఇంటింట సంఘాలు. తక్కువ సభ్యులు ఉన్న సంఘాలలో విశ్వాసులు సేవకునికి సమీపం గా ఉంటూ సమఉజ్జీలుగా తయారుకాగలరని ఆయన నమ్మకం. వేలు, లక్షలాది ప్రేక్షకులున్న సభలలో సువార్త అంధవలసిన వారికి అవసరమైన మోతాదులో అందదేమో అని ఆయన ఉద్దేశ్యం. ఆయన జత పనివారు చిన్న మందలకు కాపరిగా ఉండాలని, ఆ రీతిగా మందలోని ప్రతీ గొర్రెతో అతనికి వ్యక్తిగత పరిచయం ఉండాలని ఆయన అభిలాష. అప్పుడు వారు మందలోని ఏ ఒక్క ఆత్మను నిర్లక్ష్యం చేసుకోకుండా, పనిలో ముందుకు సాగటం సాధ్యపడుతుంది. దైవ మహిమార్ధమై, దైవ ప్రేరణతో ప్రారంభమైన ఈ సుదీర్ఘ, సువార్త ఏ ఒక్క ఆత్మను నిర్లక్ష్యం చేసుకోకుండా, పనిలో ముందుకు సాగటం సాధ్యపడు తుంది. దైవ మహిమార్ధమై, దైవ ప్రేరణతో ప్రారంభమైన ఈ సుదీర్ఘ సువార్త ప్రయాణం, యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా ఎందరో జీవితాలను, మార్చి వేస్తూ 1980 ప్రాంతాల వరకు నిరంతరాయంగా కొనసాగింది.

ఆయన 1960 ప్రాంతాలలో ప్రాంభించిన సమాజ సేవా కార్యక్రమాలు నెమ్మది నెమ్మదిగా పెరుగుతూ నిలదొక్కు కున్నాయి గాని ఆయన సువార్త సేవకు మాత్రం ఆటంకం కలిగించలేదు. ఆయనది పరిశుద్ధ గ్రంథంలోని మాటలను మానవుల చేతలలోకి మార్చి చూపిస్తున్న క్రీస్తు ప్రేమాభరిత మైన సాంఘికసేవ గనుక సువార్తపట్ల ఆయనకు గల దాహోన్నితాను ప్రారంభించిన సేవ పధకాలలోని లబ్ధిదారు లకు సువార్త నందించడం ద్వారా తీర్చుకున్నారు.

1980వ సంవత్సరం దరిదాపుల్లోకి వచ్చేసరికి సాంఘిక సేవ అంచెలంచెలుగా వృద్ధి చెంది ఉన్నత ప్రమాణాలకు చేరుకున్నది. క్రైస్తవ, క్రైస్తవేతర ప్రపంచం యొక్క దృష్టిని పెద్ద ఎత్తున ఆకర్షించింది. భారత దేశ రాష్ట్రపతియే గాక ఎందరో గవర్నర్‌ల పురస్కారాలు అందుకుంటూ జాతీయ స్థాయిలోనే పరిగణించదగిన ఒక సమాజ సేవకుడిగా గుర్తింపు వచ్చింది.

ఆ తరువాత ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉన్నత స్థాయికి వెళ్ళి నన్ను నిర్దేశకునిగా నిర్ణయించి నియమించారు. ఆయన రాత్రింబవళ్ళు కష్టించి స్థాపించిన పనిలో అధికభాగాన్ని నాపై వదిలేశారు. పరుగు తుదముట్టించే సమయం ఆసన్నమైనదని తన ప్రథమ పిలుపైన గ్రామీణ సువార్త సేవ పరుగు పందెంలో మరల ప్రవేశించారు. ఇతరుల పునాదిపై సంఘాలు కట్టడం ఇష్టం లేక వాక్యం వినబడని కుగ్రామాలలో సువార్త ప్రకటించాలని అపోస్థలుడైన పౌలువలె ఆశించి తన జతపనివారిని పంపిస్తున్నారు. ఆ పని తాలూకు పాలనా వ్యవస్థ, తీరు తెన్నులు ఈ పుస్తకంలో చదవవచ్చు. సాంఘిక సంస్థగా ఎ.ఎం.జి. యొక్క పరిపాలనా బాధ్యతలను నాపై వేసుకున్నాను గాని ఆయన సువార్త సేవా కార్య భారాన్ని మాత్రం వేరెవరూ వహించలేరు.

ఒక క్రైస్తవ సంస్థకు అధికారిగా, నేను కూడా వాక్యం అందిస్తూ ఉంటాను గాని ఆయనతో సమాన

స్థాయిలో సాధ్యమా! నా పిలుపు చేతలకు ఎక్కువ, మాటలకు తక్కువ. సువార్త సేవారంగంలో దేవుడు ఆయనకిచ్చిన వరాలకు నా తలాంతులు సమానం కాదు.

అందుకే, దశాబ్దాల తరబడి ఆత్మల సంపాదనలో ఆయన చేసిన అద్భుత కృషిని గ్రంథస్తం చేయాలని ఆయన జతపనివారమందరము ఒక స్థిర నిర్ణయానికొచ్చాము. విస్తారముగా ఆయన చేసిన కొండంత పనిని కుండలో బిగించడం సాధ్యం కాకపోవచ్చు గాని సవినయంగా ఒక ప్రయత్నం చేసాము. ఎంతవరకు కృతకృతులమయ్యామో చెప్పవలసిన న్యాయనిర్ణేతలు మీరే! ఆయన వ్యక్తిత్వాన్ని, విభిన్న రీతులలో, వైవిధ్యంతో ఆయన చేసిన సువార్తను బాగా ఎరిగిన పాఠకులు దీన్ని చదివితే మా ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అయినవో మీరే నిర్ణయించగలరు.

ఈ జ్ఞాపికలో పొందపరచబడని విషయాలు ఆయనను గురించి తెలిసినవారు మాకుగానీ అందించ గలిగితే మరొక రెండేళ్ళలో, ఆయన అష్టపదుల వయస్సుకు చేరే నాటికి అందించదలచుకున్న మరొక ప్రచురణలో కూర్చుతూ ప్రకటించాలని మా ఆశయం. సహకరించమని మనవి. మన తండ్రియైన దేవుడు ఈ మా ప్రయత్నాలను ఆశీర్వదించును గాక!

## ఎస్. జాన్ దేవిడ్‌గారి జీవిత పరిచయం :-

సురల గాబ్రియేలు గారు వెలమ కులంలో జన్మించినా, క్రైస్తవ్యాన్ని అంగీకరించి, సేవకు అర్పించు కున్నారు. ఆయనకు కృపమ్మ అనే క్రైస్తవురాలితో వివాహం జరిగింది. ఆ పుణ్యదంపతులకు నాటి విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం తాలూకా బలిఘట్టం గ్రామంలో 1926వ సంవత్సరం అక్టోబరు 17న ఒక కుమారుడు జన్మించాడు. ఆయనే జాన్ దేవిడ్‌గారు. జాన్ దేవిడ్ గారికి 10 నెలల వయస్సున్నపుడు ఆయన తండ్రికి జబ్బు చేసి సరియైన వైద్యసహాయం అందక అకాలమరణం పొందారు. తల్లి, అత్తవారింట్లో అవమానాలను భరించలేక కాకినాడ సి.బి.యం. చర్చిలో పాస్టరుగా ఉన్న తన సోదరుడు రెవ.కె.వి.ఇశ్రాయేలు గారి వంచన చేరింది. ఇశ్రాయేలుగారు ఆమెకు చర్చి ఆవరణలో నివాసాన్ని, బైబిల్ ఉమెన్‌గా చిరుద్యోగాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగరీత్యా ఆమె తరచూ గ్రామలను సందర్శించాల్సి ఉండటము వలన, పిల్లవాడికి తల్లి ఆదరణ, అజమాయిషి కరువయ్యాయి. దానితో ఆయన జులాయిగా తిరగడానికి అలవాటు పడ్డాడు.

సరిగ్గా ఈ సమయంలోనే అసలైన కష్టాలు మొదలయ్యాయి. స్త్రీలకు మాత్రమే ప్రత్యేకించబడిన నివాసాలలో, పిల్లవాడే అయినప్పటికి జాన్ దేవిడ్ గారితో కలసి ఆమె ఉండకూడదనే సాకుతో ఆమె చేత ఇంటికి ఖాళీ చేయించారు. దానితో ఆమె తన సోదరుడి ఇంటికి చేరింది. 1942లో జాన్‌దేవిడ్‌గారు మెక్ లారెన్ స్కూల్లో 8వ క్లాసు చదువుతుండగా రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. కాకినాడమీద బాంబులు వేశారు. ఈ సంఘటన జాన్‌దేవిడ్ గారిలో దేశభక్తిని రగిల్చింది. మహాత్మాగాంధీని అమితంగా గౌరవించే వాడైనప్పటికీ, ఆయన సుభాస్ చంద్రబోస్ గారి సైన్యంలో చేరాలని నిశ్చయించుకున్నారు. ఐతే, బోసు గారిని కలవలేక, భారత సైన్యంలో చేరి జబల్‌పూర్ వెళ్ళి అక్కడ సిగ్నల్ క్వార్ట్సులో టెలిప్రింటింగ్ నేర్చుకున్నాడు. తరువాత అక్కడి నుండి ఢిల్లీకి, అక్కడినుండి బర్మాకి వెళ్ళి యుద్ధం ముగిసిన తరువాత స్వదేశానికి వచ్చి టెలిప్రింటర్‌గా పనిచేస్తూ అంచెలంచెలుగా ఉద్యోగంలో ఉన్నత స్థానానికి చేరుకున్నారు.

ఆయన బొంబాయిలో పనిచేస్తున్నపుడు ఒక రోజున మోటారు సైకిలు చెడిపోయింది. ఆఫీసుకు ఫోన్ చెయ్యడానికి ఆ రోజుల్లో ఫోన్లు చాలా తక్కువ ఉండేవి. ఫోను గురించి వెతుకుతూ చివరికి ఫోన్ ఉన్న ఒక ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఆ ఇంట్లో ప్రార్థన జరుగుతోంది. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపా దించుకుని తన ప్రాణమును పోగొట్టుకుంటే తనకేమి ప్రయోజనము" మత్తయి 16:26 అనే వాక్యం గురించి ప్రసంగిస్తున్నారు. యధాలాపంగావిన్న ఆ వాక్యం జాన్‌దేవిడ్ గారి హృదయంలో అగ్ని వలె మండి ఆయనను రక్షణలోకి నడిపించింది.



!

# ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు

**శ్రీమతి రత్నకుమారి హానోకు – ఇబ్రహీం పట్నం, కరీంనగర్ డిస్ట్రిక్ట్**

దేవుని నామానికి స్తోత్రములు! దేవుడు మనకు చేసిన ఉపకారాలకు మనం కృతజ్ఞతలు తెలియజేయాలి, అనగా సాక్షిగా జీవించాలి. అవును ఆయన తనయందు విశ్వాసముంచు వారిని ఆశీర్వదించును.

యెషయా 49:23 (రాజులు నిన్ను పోషించు తండ్రులుగాను, వారి రాణులు నీకు పాలిచ్చు దాదులుగాను ఉండెదరు. అవును ఈ వాక్యం నా జీవితంలో నెరవేర్చిన నా తండ్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము ఇల్లు కట్టడం మొదలుపెట్టినపుడు గిద్ది ముత్తన్న అనే ఆయన మా ఇంటి వెనక ఇల్లు ఉన్నవాళ్ళు మామీద తగాదాకు వచ్చారు. ఈ ఇల్లు మీరు ఎలా కడతారో చూస్తాను అన్నాడు. ఎప్పుడు విషపు దృష్టి నిలిపేవాడు. రెండు నెలల క్రితం మా ఇంటిముందు మేము ఆరు ట్రాక్టర్ల మట్టి తెప్పించి పోయించాము. దాన్ని లెవల్ చేయించాలంటే బ్లేడు బండి తెప్పించి లెవల్ చేయించాలి. మాకు వాళ్ళు దొరకడం లేదు. అలానే ఒక రెండు మూడు నెలలు గడిచాయి. కాని పని జరగడం లేదు. చాలా బాధగా ఉంది. ఎలా ప్రభువా! ప్రార్థనకు వచ్చేవాళ్ళు ఆ దిబ్బల మీదుగారావడం ఇబ్బందిగా ఉంది కదా అనుకునేదాన్ని.

ఒకరోజు ఉదయాన్నే గిద్ది ముత్తన్న మా ఇంటి ముందు నిల్చుని 'అమ్మ! ఈ మట్టి దిబ్బలు మా ట్రాక్టర్‌తో లెవల్ చేయాలా?' అన్నాడు. నా చెవులు నేనే నమ్మలేక పోయాను. ఆశ్చర్యం కలిగింది. వాళ్ళు మా ఇంటిప్రక్క స్థలం కొన్నారు. వాళ్ళు అటు, ఇటు పోవడానికి వాళ్ళకు ఇబ్బందిగా ఉన్నది. అయిన వేరేదారిగుండా వాళ్ళు కొన్న స్థలంకు పోవచ్చు. 'నా ప్రభువా! నా మీద విషపు దృష్టి నిలిపిన వారి చేతనే చేయిస్తున్నావా? ఒక ధనవంతుడు ఆయన. ఆయన వాళ్ళ ట్రాక్టర్‌తోనే లెవల్ చేయించాడు. అలా చేస్తే ఏడు వందల రూపాయల వరకు అవుతాయి. డబ్బులు ఇస్తానంటే వద్దన్నాడు. దేవునికి స్తోత్రం!

ఒకవారం క్రితం మేము మంచినీళ్ళ పంపు తెప్పిస్తామని అనుకున్నాము. మంచినీళ్ళ పంపు కనెక్షన్ కొరకు డబ్బు కట్టి ఒక్క సంవత్సరం అయింది. మా ఇంటి దగ్గరనుండి దాని కనెక్షన్ మూడువందల గజాల దూరం త్రవ్వి పైపు వేయడానికి 1800రూ. అడిగాడు ఒక వ్యక్తి. నేను సరే

**తరువాయి భాగం 15వ పేజీలో**


**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V** కార్యక్రమం '**శుభవార్త**' **T.V** ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
**VIDEO & AUDIO
NEEDS VISIT
JAKIE DIGITALS,
VIJAYAWADA-520010**

క్విజ్

# సెప్టెంబర్ నెల ప్రశ్నలు 78

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**యెషయా 56 - 66వ అధ్యాయము వరకు**

**1. పరిశుద్ధుడు నిత్యనివాసి నివసించునది పరిశుద్ధ స్థలములోనేనా?**

**2. భూమిని కప్పుటకు చెట్లు ఏలాగో మనుష్యులకు పైబట్ట ఆలాటిదే. వీటిని ఇచ్చు యెహోవా నిజముగా ఇచ్చునది - చెట్లు, పైబట్ట కాదు, మరేమిటి?**

### ఆగష్టు నెల ప్రశ్నలకు జవాబులు:

**1. యెహోవా కొరకు కనిపెట్టువారు ఏమి పొందరు?**

**జవాబు:** అవమానము **(యెషయా 49 : 23)**

**2. యెహోవా సేవకుల స్వాస్థ్యము ఏమిటి?**

**జవాబు:** నీతి **(యెషయా 54:17)**

### జవాబులు ప్రయత్నించినవారు :

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**

**శ్రీ జె. నాగేశ్వరరావు (తెనాలి)**

**కుమారి యస్. జమీను (ఒంగోలు)**

## ఈ నెల పోషకులు :

**జూలై 20 నుండి ఆగష్టు 20, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీమతి డా. సుగుణమ్మ | పులివెందుల | రూ.దశసహస్రములు |
| శ్రీమతి కట్టానాగేశ్వరిభాస్కర్ | హైదరాబాద్ | రూ.సప్తసహస్రములు |
| శ్రీమతి శారా మార్గరేట్ | కమలాపురం | 5000 |
| శ్రీమతి సుశీల సువర్ణ కుమార్ | హైదరాబాదు | 5000 |
| డా. పురుషోత్తమరెడ్డి | పులివెందుల | 5000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 5000 |
| రెవ. రత్నకుమార్ ఆలివ్ మినిస్ట్రీస్ | చిలకలూరిపేట | 5000 |
| శ్రీ కట్టా రాజ్ వినయ్‌కుమార్ | చీరాల | 2000 |
| శ్రీ సర్వోత్తమ్ రావు | కడప | 2000 |
| శ్రీ టి. వెంకట్రావ్ | గుంటూరు | 2000 |
| శ్రీమతి ఉమ లక్ష్మణరావు | త్రివేండ్రం | 2000 |
| డా॥బెనర్జీ | అమలాపురం | 2000 |
| డా॥సరోజిని, దీపానర్సింగ్‌హోమ్ | కడప | 2000 |
| శ్రీ హరనాద్ రెడ్డి | హైదరాబాద్ | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నర్సరావుపేట | 1000 |
| పాస్టర్ ఇ. విజయ్‌కుమార్ | హైదరాబాదు | 1000 |
| రెవ. జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీమతి ఫ్లొరిడోర్కాస్ | విజయవాడ | 1000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి సుఖదా నిరీక్షణ కుమార్ | విజయవాడ | 1000 |
| కుమారి శాంతకుమారి | కరవది | 1000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ ఏలియా | నందికొట్కూరు | 1000 |
| శ్రీమతి చంద్రకళా బోయజు | ఒంగోలు | 1000 |
| శ్రీమతి రత్నకుమారి హానోకు | ఇబ్రహీంపట్నం | 600 |
| శ్రీమతి నలందా సాల్మన్ | విజయవాడ | 500 |
| శ్రీ జీవరత్నం మెట్రోపాలిటన్ | విజయవాడ | 500 |
| అపోస్తలుడైన ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| శ్రీ సామ్యేల్ జాన్ | పులివెందుల | 500 |
| శ్రీ డి.జి.రాజేశ్వరరావు | విశాఖపట్నం | 500 |
| శ్రీమతి ప్రసన్న భారతి | ఒంగోలు | 500 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| రెవ. గుండాబత్తిని దేవదానం | విశాఖపట్నం | 500 |
| శ్రీమతి రత్నకుమారి ప్రభుదాస్ | దుగ్గిరాల | 500 |
| రెవ. డా. కె.యం. జాన్ | జనగాం | 500 |
| డా. బాబు డేవిడ్ లివింగ్‌స్టన్ | మార్కాపురం | 500 |
| శ్రీ ముక్కు బాలకృష్ణారెడ్డి | కనిగిరి | 500 |
| డా. విజయలక్ష్మి మోహన్ రావు | చీరాల | 500 |
| శ్రీ ఆనందం దేవకుమార్ | సూళ్ళూరుపేట | 500 |
| శ్రీ పెదరత్నం | గుంటూరు | 400 |
| శ్రీ డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 300 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |
| శ్రీ కె. ఆనందరావు | గుంటూరు | 200 |
| శ్రీమతి క్యాథరిన్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి దీప | గుంటూరు | 200 |
| శ్రీమతి నిర్మలా మ్యాత్యూస్ | ఒంగోలు | 200 |
| శ్రీ జాలరామయ్య | గుంటూరు | 200 |
| శ్రీమతి స్వయంప్రభ | చిలకలూరిపేట | 200 |
| శ్రీ జార్జ్ | విజయవాడ | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ కిరణ్ కుమార్ | విజయవాడ | 200 |
| శ్రీ చంద్రశేఖర్ ఎ.యం.జి. | చిలకలూరిపేట | 200 |
| కుమారి రజిత | బల్లికురవ | 200 |
| శ్రీ గాలిమోటు ప్రభుదాస్ | ఒంగోలు | 200 |

# విశ్వాసంలో మరో మెట్టు 23

ఆర్.యమ్.ఒ.గారు 'క్రిష్టియా మీకు తెలుసా?' అన్నారు విల్లియం కేరి. (అంతకుముందు ఇద్దరు ముగ్గురు యదార్ధమైన విశ్వాసులను స్వర్గీయ చీమకుర్తి జాన్ వెంకటేశ్వర్లు గారిని పేర్లమిట్టలోని పెద్దబ్బాయిని పరిచయం చేశాడు.)

'అయితే?' అన్నాడు సామ్యేలు.

'ఆయన కన్వర్టు' అన్నాడు.

'అయితే?' అన్నాడు సామ్యేలు.

'అదికాదు మామ, మంచి సాక్ష్యము ఉంది' అన్నాడు.

'అలాచెప్పు' అన్నాడు సామ్యేలు. 'ఆయన రీజనల్ మేనేజరు అన్నావు కదా! సాక్ష్యము ఇచ్చే మనసు ఉంటుందా?' అన్నాడు.

'నువ్వు ఒక్కసారి వెళితే కదా!' అన్నాడు విల్లియంకేరి.

విల్లియంకేరి ఒంగోలు సిటీకేబుల్‌లో ప్రతిరోజు నిజమైన ప్రేమ పేరుమీద వాక్య పరిచర్య చేస్తున్నాడు. అతని చిన్నాయనలు ఇద్దరు నలభై సంవత్సరాల క్రితం సామ్యేలుదగ్గర చదువుకొన్నారు.

ఆ సాయంకాలం నాలుగు గంటలకు ఒంగోలు ఆర్.టి.సి.లో రీజనల్ మేనేజరుగారి ఆఫీస్‌కి వెళ్ళి విజిటింగ్ కార్డులోనికి పంపించి బయట కూర్చున్నాడు. అక్కడే చిన్ననాటి స్నేహితుడు రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగిశెట్టి విద్యాసాగర్ తోటిఅల్లుడు శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆయనతో మాట్లాడుదామని లేచేటప్పటికి 'మిమ్మల్ని పిలుస్తున్నారు' అని అటెండరు చెప్పాడు.

పెద్ద ఆఫీసు – చాలా కుర్చీలు ఉన్నవి. 'కూర్చోండి' అన్నారు సాలమన్‌రాజుగారు చేయి అందిస్తూ. ఇంకా నలుగురు కూర్చుని ఉన్నారు. వారిలో యూనియన్ లీడరు కూడ ఉన్నారు. వారితో మాట్లాడుతూనే కాఫీ తెప్పించారు. 'ఆ సూపర్ లగ్జరీ బస్ వెనుక శబ్ధం అవుతుంది కదా! అది సరిచేయించారా?' అని ఎవరితోనో అడుగుతున్నాడు. ఆఫీసులో ఇన్ని ఫైల్సు ఇంతమంది మనుష్యులతో మాట్లాడుతున్నప్పుడు రోడ్డుమీద తిరిగే బస్ అద్దం చేసే శబ్దం గురించి కూడా ఈయన ఆలోచిస్తున్నారే అనుకున్నాడు సామ్యేలు. తర్వాత లేడీ కండక్టర్ల పేర్లు వరుసగా చెపుతున్నాడు ఎవరితోనో. సామ్యేలుకు ఆశ్చర్యం వేసింది. ఎంత వర్కుమైండెడ్! అనుకున్నాడు. అందరు వెళ్ళిపోయిన తర్వాత హన్నాకృప పత్రికను ఆయన చేతికిచ్చి 'దీనిలో ప్రసంగాలు, అడ్వర్టయిజ్ మెంట్సు, ఫోటో వేయమండి. కేవలం సాక్ష్యాలు మాత్రమే ప్రచురిస్తాము' అన్నాడు సామ్యేలు.

సాలమన్‌రాజుగారి చేతిలో అపోస్తలుడు పుస్తకం ఉన్నది. అట్టచివర పరిచయము చదువుతున్నాడు.

'పౌలు జీవితం నవల ఎలా వ్రాశారు?' అన్నాడు.

'నా పుస్తకాలు అన్ని ప్రభువు రాయించినవే! బైబిలును దాటి ఒక్క అడుగుకూడా ప్రక్కకి వెయ్యకుండా వ్రాసినవే ఈ నవలలు. ఒకటి చదివితే మీకు అర్ధమయి పోతుంది' అని 'మీ సాక్ష్యం కోసం వచ్చాను' అన్నాడు సామ్యేలు.

'తర్వాత చెబుతాను' అని ఆ పుస్తకాలు తీసుకొని అయిదు వందల కాగితం ఇచ్చారు.

పూర్వం ఎవరయినా వందరూపాయల కాగితం ఇస్తే అది చాల గొప్పగా ఉండేది. కాని కాలక్రమంలో వంద కాగితం పది రూపాయల విలువ చేస్తుంది. అందువలన అయిదు వందల కాగితమే ఆకర్షణీయముగా కనబడుతున్నది. అది కొన్ని అవసరాలకయినా సరిపోతుంది. తర్వాత – ఇచ్చిన వ్యక్తి యొక్క ధాతృత్వమును చూపిస్తుంది. కృతజ్ఞతతో లేచి నిలుచుని 'మళ్ళీ ఎప్పుడు కనబడమంటారు?' అన్నాడు సామ్యేలు.

'నేను ఫోను చేస్తాను' అన్నారు. ఇప్పుడు సామ్యేలుకు నిరాశ కలిగింది. నేను ఫోను చేస్తాను అన్న వారెవరు ఫోను చెయ్యరు. పత్రిక చందా ఇవ్వవలసినవారు, నేను పంపిస్తాను అనినవారు ఏనాడు ఎవరూ పంపలేదు, పంపరు. అంటే పత్రికమీద ఆసక్తి లేనివారని అర్ధం. అది నిజం కూడా! నిరాశగా ఇంటికి వచ్చాడు సామ్యేలు.

తర్వాత నెలరోజులకు సాలమన్‌రాజుగారు 'కడప' బదిలీ అయ్యారని తెలిసింది. రెండు నెలల తర్వాత సామ్యేలు నాల్గవ కుమారుడు హన్నాకృప ఎడిటర్ నతనయేలు సేవార్ధమై వెళ్ళి కడప నుండి ఫోను చేశాడు. 'సాయంకాలం అయిదు గంటలకు కడపలో ఆర్.టి.సి. రీజనల్ మేనేజరుగారిని కలుసుకో. రాత్రి ఏదైనా ప్రార్ధనా మందిరములో పండుకో' అని చెప్పాడు సామ్యేలు. రాత్రి ఎనిమిది గంటలకు ఫోనుచేశాడు. 'ఆర్.యమ్.గారిని ఆఫీసులో కలిశాను. చాలా

మంచిగా మాట్లాడారు. రాత్రి ఆయన వెంట కారులో వారి ఇంటికి తీసుకొని వెళ్ళి భోజనము పెట్టి పండుకోవడానికి రూము ఇచ్చారు. అందులో అన్ని వసతులు ఉన్నాయి' అని చెప్పాడు. తర్వాత రెండు రోజులకు ఒంగోలు వచ్చి 'సాలమన్‌రాజుగారిది చాలా మంచి సాక్ష్యము. ఆయన భార్య నలందగారిది ఇంకా గొప్ప సాక్ష్యము. ఆమె ఒంగోలులో పినాకిని ఎక్స్‌ప్రెస్ వెళుతుండగా ట్రైన్‌లోనుండి కిందపడి ఒక సంవత్సరం హాస్పిటల్‌లో ఉండి బ్రతికారు' అన్నాడు.

తర్వాత నాలుగు నెలలకు నతనయేలు మరలా తన నాగాలాండ్ స్నేహితునితో కలిసి కడప వెళ్ళి రాత్రి ఎనిమిది గంటలకు సాలమన్ రాజుగారి ఇంటికి వెళ్ళాడు. ఆయన, ఆయన భార్య ఊరికి వెళ్ళటానికి సిద్ధపడివున్నారు. వారు బయలుదేరబోతున్నారు. నతనయేలును చూసి 'మేము ఊరికి వెళ్తున్నాము' అని ఇంటి తాళాలు ఇచ్చి 'మీ పని పూర్తి అయిన తర్వాత తాళాలు ఎదురింట్లో వాళ్ళకి ఇవ్వండి' అని వెళ్ళిపోయారు. 'తాళాలు చేతిలో పట్టుకొని పదినిమిషాల వరకు ఆ షాక్ నుండి తేరుకోలేకపోయాము' అని ఫోనులో చెప్పాడు.

ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం పూర్తిగా తెలియకుండా వారి చేతిలో తన ఇంటిని అప్పజెప్పి వెళ్ళిపోయిన ఆ దంపతులకు మనుష్యుల మీద కంటే వారు నమ్ముకొనిన దేవునిమీద నమ్మకం లేకుంటే అలా ఇల్లు అప్పజెప్పి వెళ్ళగలరా?

ఆ రోజుల్లో ప్రతి మొదటి ఆదివారంలో వాక్యము చెప్పటానికి గిద్దలూరు వెళ్తుండేవాడు సామ్యేలు. ఆదివారము వాక్యము చెప్పి అక్కడే బస్ ఎక్కి కడప బయలుదేరాడు. అంతకుముందు రెండుసార్లు కడపవెళ్ళినా కడపకు తూర్పు ఎటో పడమర ఎటో కూడా తెలియదు. మైదుకూరు బస్‌లో 'ఆర్.యమ్.గారి ఇల్లు మీకు తెలుసా?' అని కండక్టరును అడిగాడు సామ్యేలు.

'తెలియదండి, మీరు బస్‌దిగి డిపోలో ఎవరిని అడిగానా మిమ్మల్ని వారి ఇంటికి తీసుకొనివెళ్తారు' అని అప్పటినుండి సామ్యేలుకు చాల గౌరవంగా చూడడం ప్రారంభించాడు.

రాత్రి ఎనిమిది గంటలకు కడపకు చేరి విచారణ దగ్గరకు వెళ్ళి 'సాలమన్‌రాజు గారింటికి ఎలా వెళ్ళాలి?' అని అడిగాడు. వెంటనే అతను బయటికి వచ్చి ఒక వ్యక్తిని పిలిచి 'ఆర్.యమ్.గారింటికి తీసుకొని వెళ్ళు' అని సామ్యేలు సామాను అతని చేతికి ఇచ్చాడు. నడుస్తున్నారు. 'ఆటో తీసుకొందామా?' అన్నాడు సామ్యేలు. ఎదురుగా ఉన్న అపార్టుమెంటు చూపించి 'దానిలో ఉంటారు, కాని ఈ సమయంలో ప్రార్థనలో ఉంటారు, ఎలా అని ఆలోచిస్తున్నాను' అని అన్నాడు.

అతను కాలింగ్‌బెల్ వాడడానికి భయపడుతున్నాడు. అందుకు సామ్యేలు 'నువ్వు వెళ్ళు, నేను పిలుస్తాను' అన్నాడు. పెద్ద అపాయం తప్పినట్లుగా అతను సంతోషంగా వెళ్ళిపోయాడు.

నలందమ్మగారు తలుపుతీశారు. ఎదురుగా పడక కుర్చీలో సాలమన్‌గారు జపమాల త్రిప్పుతూ ధ్యానములో ఉన్నారు. కొంచెంసేపటికి ఆయన పలుకరించాడు. అలా పలుకరించిన మాట రాత్రి పన్నెండు గంటలదాకా సామ్యేలుతో మాట్లాడుతూనే ఉన్నారు ఆ దంపతులు. మధ్యమధ్యలో మీరు లేచి స్నానము చేసి, కొంచెం భోంచెయ్యండి అంటూనే ఉన్నారు. అయినా వారి సాక్ష్యము అంతా వినిన తర్వాతనే సామ్యేలు లేచి స్నానము చేసి, భోంచేసి పండుకొన్నాడు.

తెల్లవారి నాలుగున్నర గంటలకు మెలకువ వచ్చింది. గడ్డం చేసుకొని, స్నానము చేసుకొని, దుస్తులు వేసుకొనేటప్పటికి ఐదున్నర అయింది. సాలమన్‌రాజుగారి రూము తెరువబడలేదు. మరలా మంచం మీద పండుకొంటే తనకు తెలియకుండానే నిద్రపోయాడు సామ్యేలు.

టైమ్ ఆరున్నరయింది. ఇల్లంతా ఖాళీ! ఎవరూలేరు. తనని ఒక్కడినే వదలిపెట్టి ఎక్కడికి వెళ్ళారు. సామ్యేలుకు ఉదయాన్నే టీ త్రాగే అలవాటు. ఆ అలవాటు వేధిస్తున్నది. ఇంట్లో ఎవరూ లేరు. అరగంట గడిచింది. మూడవ అంతస్తులో కిటికి నుండి చూశాడు. కొత్త బస్‌స్టాండు చాల రద్దీగా ఉంది. ఎదురుగా రోడ్ అవతల టీ కొట్టు ఉంది. ఇక ఆగలేక తాళాలు తీసుకొని ఇంటికి వేసి లిఫ్ట్‌వైపుకు పరుగెత్తి, పరుగెత్తి టీ కొట్టు చేరి రెండు టీ త్రాగిన తర్వాత మరలా ఇంటికి వచ్చాడు. పదినిమిషాల తర్వాత దంపతులు వచ్చారు.

'ఉదయం ఆరుగంటలకు చర్చిలో ఆరాధన ఉంటుంది. మీరు నిద్రపోతున్నారు' అన్నాడు. తొమ్మిదిన్నరకి డ్రైవర్ వచ్చారు. సాలమన్‌రాజు గారు ఆఫీసుకు వెళ్ళారు. సామ్యేలు దీప నర్సింగ్‌లో డా॥ పురుషోత్తమరెడ్డిగారి పెద్ద కుమారుడు డా॥ సత్యానందం గారి భార్య డా॥ సరోజిని గారిని రాజారెడ్డి వీధిలోని సర్వోత్తమ రావుగారిని, మైకేల్ విజయ కుమార్ గారిని దర్శించి సాలమన్‌రాజుగారి ఇంటి వద్ద వారిద్దరి సాక్ష్యాలు విడివిడిగా వ్రాసుకొని నిద్రపోయాడు. తెల్లవారి ఐదుగంటల నలభై ఐదునిమిషాలకు ముగ్గురు – ఆరోగ్యమాత

ఆలయం వద్దకు వచ్చారు. సాలమన్‌రాజు గారు లోపల అడుగుపెడుతూనే సాష్టాంగ సమస్కారము చేసి బెంచిమీద కూర్చున్నారు. ఆరాధన తర్వాత ఇంటికి వచ్చి ఒంగోలు రిజర్వేషన్‌లో బస్‌లో బయలుదేరి ఒంగోలు వచ్చి రెండునెలలు సాలమన్‌రాజుగారి సాక్ష్యము, నలందాగారి సాక్ష్యము హన్నాకృప లో ప్రచురించారు. వీరి సాక్ష్యము ఈ పత్రిక 20వ పేజీలో ప్రచురించాము.

ఆ మరుసటి సంవత్సరం బ్రదర్ మూర్తోడి మైఖెల్ విజయకుమార్ గారి సాక్ష్యము వ్రాసుకొని ప్రచురించుట ద్వారా పులివెందులలోని వై.యస్. కుటుంబముల వారందరితో పరిచయము ఏర్పడినది. యస్. పురుషోత్తమ రెడ్డిగారు హన్నాకృప ఆఫీసుకు కంప్యూటర్ కొని ఇవ్వడం, తాడిపర్తిలోని ఆయన రెండవ కుమారుడు డా. వై.యస్. థామస్ రెడ్డి, డాక్టరు అనురాధ గారలు ప్రింటర్ కొని ఇవ్వడం, యెదుగురి సందింటి వారి క్రైస్తవ మత మూల పురుషుడు శ్రీ. వై.యస్. వెంకటరెడ్డి గారి సాక్ష్యముతో పాటు పురషోత్తమరెడ్డి గారు, సుగుణమ్మగారు, కమలమ్మగారల సాక్ష్యాలు ప్రచురించాడు సామ్యేలు. అందువలన ఒంగోలు నుండి పులివెందులకు నేరుగా వెళ్ళవలసి వచ్చినందున తరచూ కడపకు వెళ్ళడం కుదరలేదు.

ఇంతలో సాలమన్ రాజు గారిని విజయవాడ గన్నవరంలోని స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి డైరక్టరుగా మార్చారు. అందువలన సామ్యేలు గన్నవరంలో వారిని చూడవెళ్ళారు.

కేరళలోని చాలకుడిలోని డివైన్ సెంటర్‌కి వారు వెళ్ళి వచ్చారని అక్కడి విశేషాలు చెప్పారు. సామ్యేలు ఒంగోలు వచ్చిన తర్వాత సాలమన్‌రాజు గారి ఆఫీసు నుండి ఒకతను వచ్చి మూడు వేలరూపాయలు ఇచ్చి కేరళలోని చాలకుడికి వెళ్ళి రావడానికి ఉపయోగించమని చెప్పారు. భారతదేశములో కాశ్మీరు, కేరళ తప్ప సామ్యేలు అన్ని పట్టణాలు ఒక్కొక్క రాష్ట్రం రెండుసార్లు మూడుసార్లు తిరిగివచ్చాడు సామ్యేలు. ఇప్పుడు కేరళకు భార్యతో కలసి వెళ్ళటానికి ప్రభువు తన బిడ్డలను ప్రేరేపించాడని కోర్బా రైలులో రిజర్వేషన్ చేసుకొని బయలు దేరారు.

మరునాడు ఉదయం పదిగంటలకు కోయంబత్తూరు మీదుగా మురంగనూరు మధ్యాహ్నం ఒంటి గంటకు చేరారు. అక్కడి మనుష్యులు ఇంగ్లీషు కూడా అర్థం చేసుకోలేకపోతున్నారు. వారికి అర్థమయ్యేదల్లా డివైన్ సెంటర్ అన్నమాట ఒక్కటే. దానికి సంబంధించిన బస్ స్టేజి మాత్రం చూపించారు. అక్కడ పదహారు సంవత్సరాల చదువుకున్న అబ్బాయి నిలుచున్నాడు. అతను ఒక్కడే అక్కడ నిలుచున్నాడు. సామ్యేలు అతని దగ్గరకి వెళ్ళి 'డివైన్ సెంటర్' అన్నాడు. 'నేను కూడా అక్కడికే వెళ్తున్నాను' అని స్వచ్ఛమైన ఇంగ్లీషులో జవాబిచ్చాడు. చక్కని తెలుగు విన్నట్లు అనిపించింది. 'నువ్వెందుకు ఇక్కడ నిలుచున్నావు? అని అడిగాడు సామ్యేలు. 'నేను డివైన్ సెంటర్‌లో బైబిల్ ట్రైనింగ్ అవుతున్నాను. నాది తమిళనాడు, ఈ రోజు ఒక స్నేహితుని రైలు ఎక్కించటానికి వచ్చాను. నేను నాలుగడుగుల దూరం లో ఉండగానే బస్ వెళ్ళిపోయింది' అన్నాడు.

దేవుడు నాకోసం ఇతనిని ఇక్కడ నిలిపాడు అనుకొన్నాడు సామ్యేలు. రెండు బస్‌లు మారాలి. డివైన్ సెంటర్ ఓ ఊరంత ఉన్నది. సామ్యేలు భార్యతో కలిసి 'విచారణ' వద్దకు వెళ్ళాడు. తన కార్డు ఇచ్చాడు. హన్నాకృప కార్డు. అది చూచి 'గదులు ఖాళీ లేవు' అన్నారు. ఇదేమిటి? అడుగుతున్నా జవాబు చెప్పడం లేదు అనుకున్నాడు. అంతలో ఓ నడికారు సిస్టర్ అటువెళ్తూ ఏ ఊరు అని తెలుగులో అడిగింది. ఆమెను దేవుడు పంపించాడు. ఆమె పేరు సావియో. డివైన్ సెంటర్ వారు నడిపిస్తున్న ఇంగ్లీషు మాసపత్రికకు ఆమె ఎడిటర్. డివైన్ సెంటర్‌కి మొత్తానికి పెద్ద అయిన సుపీరియర్‌తో మాట్లాడతానని చెప్పి సామ్యేలుకు ఓ గది చూపించి విశ్రాంతి తీసుకొమ్మన్నది.

దేవుడు ప్రక్కనే ఉండి తమని నడిపిస్తున్నా డనటానికి ఇంతకంటే నిదర్శనము ఏముంటుంది? ఓ అరగంట తర్వాత ఆమె తిరిగొచ్చి 'మీరిచ్చిన విజిటింగ్ కార్డు ఇంతపని చేసింది. వారు హన్నాకృప అంటే ఏదో మాసపత్రిక అనుకొన్నారు. ఈ మధ్యకాలంలో భారతీయ జన సంఘు వారితో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు' అని చెప్పి చక్కని గది ఇప్పించారు. భోజనము చాలా ఇబ్బందిగా ఉన్నది, ఉప్పుడు బియ్యం. ఉదయం నుంచి రాత్రి పదిగంటల వరకు రకరకాల ప్రార్ధనలు రోమన్ కాథలిక్ వారి ఆరాధన వలె, సగం పెంతెకోస్తు, సగం లూథరన్ మిషన్ వారి ఆరాధనవలె నడిచింది. ఎక్కడ మరియమ్మ పూజ జరగలేదు. నాలుగు రోజుల తర్వాత సెయింట్ థామస్ మౌంట్ అనే ప్రదేశం ఇరవై మైళ్ళు దూరంలో ఉన్నది. పరిశుద్ధమైన తోమా చాలా కాలం ఆ కొండమీద నివశించిన తర్వాత మద్రాసు వెళ్ళి హతసాక్షి అయ్యారని చెబుతారు.

ఆ కొండ ఎక్కటానికి మూడు గంటలకు పైన సమయం పట్టింది. దారిలో పెద్ద పెద్ద బండలు ఎక్కాలి. చాలా

**తరువాయిభాగం 17వ పేజీలో**

**12 వ పేజి తరువాయి భాగం**

అన్నాను. అతను, అతని భార్య వచ్చి తవ్వుతున్నారు. ఆయనతో మేము గజంన్నర లోతు తోడాలి అన్నాము. ఆయన జానెడు లోతు తోడి ఇంతే తోడేది అన్నాడు. తగాదా వేస్తున్నాడు. అంతలో ఒక వ్యక్తి లింగరెడ్డి ఇంటి ప్రక్క వ్యక్తి 'మాకు స్థలం అమ్మద్దు' అని 'ఎక్కడినుండో వచ్చి ఇక్కడ ఇల్లు కడతారా!' అన్న వ్యక్తి ఆ లింగారెడ్డి. ఆయన భార్య మా ఇంటికి వచ్చి మేము కూడా పంపు వేయించుకుంటాము. మన ఇద్దరం కలిసి తోడిపిద్దాము. చెరిసగం డబ్బు వేసుకుందాం అని అన్నది.

నాకు ఆశ్చర్యం కలిగింది. ఆ తోడే వ్యక్తి నేను తోడను అని మధ్యలో పని విడిచి వెళ్ళిపోయాడు. నేను చాలా దిగులుపడ్డాను. సంవత్సరం నుండి పెండింగ్ పడ్డ పని మొదలైతే మధ్యలోనే ఆగిపోయింది. సగం తవ్వి వెళ్ళాడు. అందులో ఎవరైనా పడతారేమో! ఎవరితో ఏ గొడవ అవుతుందో అనుకుంటూ ప్రభువా! ఎప్పుడు పనిలో ఇలా జరుగలేదు. ఇది ఏంటి? అని చాలా భయంతోను, దిగులుతోను ఉన్నాను. మరుసటి రోజు ప్రొద్దునే ఆశ్చర్యం! ఆ లింగరెడ్డి జె.సి.బి. మాట్లాడు కొచ్చి దానితో తోడిపిస్తున్నాడు. ఇప్పుడు నాకు సగం బాధ తప్పింది. తవ్వకం కోసం మాట్లాడిన వ్యక్తికి అప్పుడప్పుడు కొంత కొంత డబ్బులుగా 1800రూ. ఇస్తానన్నాను. మరి జె.సి.బి.కి ఎన్ని డబ్బులు అవుతాయో అన్ని డబ్బులు నా దగ్గర లేవు, ఎలా? అని మరలా ఆలోచిస్తున్నాను.

జె.సి.బి. తోడుతుండగా మా ఎదురింటి వాళ్ళు మేము కూడా కలుస్తాము. ముగ్గురం కలిసి తోడిపిద్దాము, ఎన్ని డబ్బులు అయినా ముగ్గురం పాళ్ళు వేసుకుందాము అన్నారు. కొంచెం ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. అయినా మా సంఘానికి వచ్చే అమ్మాయి రిబ్కాని వెయ్యి రూపాయలు అడిగి తీసుకొన్నాను. అయినా ఆ డబ్బు ఆ అమ్మాయి ఆఫీసు డబ్బు. నేను ఆమె అడిగినప్పుడు ఇవ్వలేకపోతే బాగుండదు. ఎలా? అనుకుంటున్నాను. జె.సి.బి. తోడింది. ముగ్గురికి పైపులు అమర్చారు. మరలా మట్టి పూడ్చడానికి ట్రాక్టర్‌తో పూడిపించారు. ఇవన్నీ మా వలన అయ్యే పనులు కాదు. నేను ఇలాంటి పనులు చేసుకోలేను. ముగ్గురి మీద 3000రూ. ఖర్చు వచ్చింది అన్నారు. నా వరకు 1000రూ. అయింది. దేవునికి స్తోత్రం కలుగును గాక!

పంపు కనెక్షన్ ఇచ్చే మున్సిపాలిటి వ్యక్తికి 480రూ. బిల్లు అయింది. మొత్తం 1500రూ. మాత్రమే నాకు వచ్చింది. దేవునికి స్తోత్రములు కలుగును గాక! సామెతలు 16:7 ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా మిత్రులుగా చేయును. అవును దానియేలును సింహాల గుహలో వేసినప్పుడు వాటి నోరు మూయించింది నీవే కదా! అని ఆయనవైపు చూశాను, చూస్తున్నాను. ఆయన దృష్టికి ప్రీతికరంగా ఉండటమే నా ప్రయత్నం.

ఆ రోజు సాయంత్రం అనగా రోజు ఇంట్లో సాయంత్రం 7:30ని ప్రార్ధన జరిగే సమయంలో మార్తా, మరియమ్మ అనే వాళ్ళు 2,100రూ. తీసుకొచ్చి ఇది దశమ భాగము అమ్మ! ప్రార్థించండి అని ఇచ్చారు. మామూలుగా ఆదివారం ఆరాధనలో ఇచ్చేవాళ్ళే! కాని ఆ సమయంలో ఇవ్వడం ఆశ్చర్యం అనిపించింది.

ప్రభువు నా అక్కరలో వెంటనే తన ద్వారాలు తెరిచి నాకు సహాయం చేశాడు. ఆనాడు పూర్తి జీతం నా చేతిలో ఉన్నప్పటి కంటే ప్రభువు చిత్తంలో ఆయన చేతిలో నా పర్స్ ఉండడమే నాకు మేలైంది. ఎంత కష్టం వచ్చినా ఖచ్చితంగా దశమభాగం తీస్తాను. ఆయన వాగ్దానం చొప్పున నాకు సహాయంచేస్తున్న నా ప్రభువు కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు

**నాన్న** (శ్యామల వీరారెడ్డి, ఐదవ కుమార్తె, కడప గారి మాటలలో) :-

ప్రకాశ్‌రెడ్డి అన్న నన్ను నాన్నగారితో నీకున్న అనుబంధం గురించి క్లుప్తంగా కొన్నివాక్యాలు వ్రాయ మన్నారు. అది విన్నవెంటనే ఎన్నో జ్ఞాపకాలు చుట్టు ముట్టాయి. నాన్నను తలచుకుంటూ బాల్యంలోకి వెళ్ళి పోయాను. ఊహ తెల్సిన నాటినుండి మాపట్ల చూపిన ప్రేమానురాగాలు గుర్తుకొచ్చాయి. ఎంతో క్రమబద్ధమైన జీవితం అలవర్చారు. తప్పు చేసినప్పుడు సున్నితమైన మాటలతో సరిదిద్దేవారు.

నా వివాహమునకు ముందు అమ్మను ఉదాహరణంగా చెప్తూ కుటుంబములో స్త్రీ ఏ విధమైన బాధ్యత కల్గియుండవలసినది మరియు ఏ లోటును లోటుగా కాక ఉన్నదానిలో సర్దుకుపోయే నైజము కల్గియుండవలెనని తెలియపరచేవారు. ఆ మాటలే ఇప్పుడు ఎటువంటి పరిస్థితినైనా చక్కపరచుకునేందుకు దోహదం చేస్తున్నాయి. అలాగే అమ్మ ఇంటి వ్యవహారములలో కనుపరచిన ఓర్పు, సహనము, శాంతము, ఆదరణ మా వైవాహిక జీవితంలో ఎంతో స్ఫూర్తినిచ్చాయి.

మా గృహప్రవేశం చేసిన సమయంలోనూ, మా పెద్దమ్మాయి వివాహ విషయంలోను, మా కుమారుడు పై చదువుల నిమిత్తము అమెరికా వెళ్ళినప్పుడు నాన్నగారు ప్రత్యేకప్రార్ధనలు చేసి మమ్ములను ఆశీర్వదించిన సందర్భములు మేమెన్నటికి మరువలేనివి. నా భర్త ఎన్నో సందర్భాలలో నాన్నగారు తన తండ్రిని మరిపింపచేసారని అన్నారు. ఆ మాట నన్నెంతో సంతోషపరచింది. నాన్నగారి వద్ద నుండి ఉత్తరాలు వస్తే ఎన్నోసార్లు చదువుకునే వాళ్ళము. అవి సందేశాత్మకంగా ఉండేవి. ఇలా నాన్నగారు ప్రభువు నందు నిద్రించువరకు ఎన్నెన్నో అనుభూతులు పొంది యున్నాము. అవి ఎప్పటికి చెరిగిపోని జ్ఞాపకాలు.

ఈ సందర్భంగా బాల్యము నుండి నాన్న మాతో ఉన్నంతవరకు ప్రతి సందర్భాన్ని పూర్తిగా గుర్తు చేసుకునే అవకాశం కలిగించిన అన్నగారికి మా కృతజ్ఞతలు.

**నాన్న ప్రార్ధన శక్తి** (వై.యస్. భాస్కర్ రెడ్డి, నాల్గవ కుమారుడు, పులివెందుల గారి మాటలలో) :-

మా నాన్నగారు చిన్నకొండారెడ్డి గారిని గురించి కొన్ని సంగతులు మీతో పంచుకొనుచున్నాను. మా నాన్నగారి గురించి అందరికీ తెలుసు. కాబట్టి నేను కొడుకుగా ఎక్కువ చెప్పడము మంచిది కాదన్న ఉద్దేశ్యముతో నేను ప్రత్యక్షముగా చూసిన ఆయన ప్రార్ధనాశక్తి గురించి కేవలము ఒక సంఘటన మాత్రమే చెప్పదలచుకున్నాను.

నాన్నగారు తన జీవితంలో ఎక్కువగా దేవుని సన్నిధిలో ప్రార్ధించడానికి ఇష్టపడేవారు. ప్రతివిషయంలోను దేవుని కృపమీద ఆధారపడమని మాకు నేర్పించేవారు.

మా చిన్నతనములో వర్షాకాలపు సెలవు దినాలలో నాన్నగారితో కలసి నేను, నా తమ్ముండ్లు కారులో హైదరాబాద్ నుండి పులివెందులకు ప్రయాణిస్తుండగా, రోడ్డుసరిగా లేక బురదలో ఇరుక్కుని మధ్యాహ్నము భోజన సమయానికి జమ్మలమడుగు చేరవలసి వుండగా, చాలా ఆలస్యమై రాత్రి 11 గంటల సమయంలో జమ్మలమడుగు మీదుగా ఎక్కడికైనా ప్రయాణము చేస్తే తప్పకుండా మా మేనత్త డి.రత్నమ్మగారి ఇంటికి పోయేవారు. కాని ఆ రోజు రాత్రి చాలా ఆలస్యమైనందున మా మేనత్త గారిని ఇబ్బంది పెట్టకూడదని నేరుగా పులివెందులకు వెళ్ళిపోదామని నిర్ణయించుకున్నాము.

జమ్మలమడుగు సమీపములో ఉన్న పెన్నా కాజ్‌వే పైన నీరు ఉధృతంగా పారుచుండెను. డ్రైవరు ప్రకాష్ - నీటిప్రవాహము చూసి నాన్నగారితో కారు నీటిలో దింపడము శ్రేయస్కరము కాదు అని చెప్పడం జరిగింది. కాని నాన్నగారు ఈ కాజ్‌వే కాంట్రాక్టు పని నేనే చేసినాను. నీరు ఎంత లోతు ఉంటుందో, ఎంత వేగముతో ప్రవహిస్తుందో నాకు

తెలుసు అని డ్రైవరును కారును దింపమని చెప్పినాడు. డ్రైవరు నాన్నగారి మాట కాదనలేక కారు డ్రైవ్ చేస్తూ, కాజ్‌వే మధ్యలోనికి పోయిన తరువాత సైలెన్సర్ లోకి నీరు పోయి కారు ఆగిపోవడం జరిగింది. నన్ను స్టీరింగ్ దగ్గర కూర్చోమని నాన్నగారు, డ్రైవరు దిగి తొయ్యడం జరిగింది. కాని ఎక్కువ దూరము వెళ్ళలేకపోయారు.

నాన్నగారు కారులో కూర్చుని కొంతసేపు ప్రార్థణ చేయడము జరిగింది. కీర్తన 41:1లో "ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" అని సెలవిచ్చి నట్లుగా దేవునిశక్తిని నమ్మి ప్రార్థన పూర్తిచేసిన తరువాత, కారు స్టార్ట్ చేసే ప్రయత్నము చేయగా దేవుని గొప్ప మహిమ, నాన్నగారి ప్రార్థనా శక్తితో కారు స్టార్ట్ అయి కాజ్‌వే నుండి బయటకు రావడము జరిగింది. మామూలుగా పెట్రోలు కారు సైలెన్సర్‌లోకి నీరు పోయిన తరువాత స్టార్ట్ కావడము అసాధ్యము. యెషయా 43:2లో దేవుడు వాగ్దానము చేసినట్లుగా " నీవు జలములలో బడి పోయినప్పుడు నేను నీకు తోడైయుందును, నదులలో బడి వెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు" అన్న అద్భుతకార్యాన్ని మా కన్నులారా చూచి ప్రభువును ఎంతగానో స్తుతించాము.

నేను వివరించిన ఈ సంఘటన ఒక్క ఉదాహరణ మాత్రమే! ఈ విధంగా ప్రార్థన ద్వారా ఆయన దేవుని నుండి పొందిన అద్భుతమైనకార్యాలు నాన్నగారి జీవితంలో కోకొల్లలు గలవు.

చివరగా మా నాన్నగారు మమ్ములను చిన్న వయస్సు నుండి ఎంతో క్రమశిక్షణతో పెంచడం వల్ల, మాకు పెద్ద ఆస్తులు ఇవ్వలేకపోయినా ఆయనకున్న మంచి పేరుతోనే తాలూకా ప్రజలు మమ్ములను ఎంతో గౌరవిస్తు న్నారు. మా అబ్బగారి (తాతగారి) సంతతిలో అందరు ఎంతో క్రమశిక్షణతో పెరిగినవారే!

కలతలు మనల్ని కలవరపెడతాయి
కాని మన ఆత్మలు చెదిరిపోకుండా
మనం పెద్ద ప్రమాదంలో పడకుండా
దేవుని కృపలే అడ్డుకుంటాయి.

**14 వ పేజి తరువాయి భాగం**

కష్టమయిన ప్రయాణం. సగం దూరం కొండ ఎక్కిన తర్వాత ఇరవై సంవత్సరాల సిస్టర్ కొండ దిగుతూ 'ఏం నిరుత్సాహ పడవద్దు, ప్రార్థన చేసుకుంటూ ఎక్కండి, తేలికగా ఉంటుంది' అని అన్నది. ఆమె స్వరములో ఎంతో దయ, మరియు స్పష్టత ఉన్నది. ఆమె విశ్వాసిలా కనిపించింది. వయస్సుకు విశ్వాసానికి సంబంధం లేదుకదా!

'నువ్వు ఇంతకుముందు ఎక్కావా?' అన్నాడు సామ్యేలు. 'నాలుగుసార్లు ఎక్కాను. మీరు పైకి వెళ్ళగానే అంటే థామస్‌గారి అసలు స్థావరం చేరిన వెంటనే మీ అలసట మాయమైపోతుంది' అని వెళ్ళిపోయింది. సాయంకాలం డివైన్ సెంటర్‌కు వచ్చారు.

మరునాడు ఉదయం బయలుదేరి డివైన్ సెంటర్ విడిచి ట్రైన్‌లో ఉదయం పది గంటలకు ఎర్నాకులం వచ్చారు. వెంటనే మరలా మధ్యాహ్నం కన్యాకుమారి బయలుదేరే ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో స్లీపర్ కోచ్‌లో సీటు రిజర్వేషన్ చేయించుకొని ఇండియాలో మొట్టమొదట కట్టబడిన పెద్ద చర్చిని చూడటానికి చిన్న ఓడలో బోటుజెట్టి వెళ్ళటానికి టిక్కెట్టు కొరకు వరసలో నిలుచున్న సామ్యేలు ముందు ఓ చదువుకొనిన యవ్వనస్తుడు టిక్కెట్టు కొరకు ఉన్నాడు. అతను సామ్యేలును పలుకరించి ఇంగ్లీషులో తాను ప్రతిరోజు ఇలా ప్రయాణం చేసి అవతల వైపున ఉన్న తన ఆఫీసుకు వెళ్తానని చెప్పి సామ్యేలును అతని భార్యను తన వెంట తీసుకొని వెళ్ళి చూడవలసిన ప్రదేశాలు చూపించి మరలా ఎర్నాకులం వెళ్ళే ఓడలో ఎక్కించి వెళ్ళాడు. అతని పేరు జోసఫ్ నాటిన్. నాటిన్‌ని దేవుడు సామ్యేలు దంపతుల కొరకు అక్కడ సిద్ధపరచి ఉంచాడని నాటినే సాక్ష్యమిచ్చాడు.

మధ్యాహ్నం రైలు రెండు గంటలకు ట్రైన్ వచ్చింది. స్లీపర్ క్లాసులో రిజర్వేషన్‌లో ఎక్కాడు. ఆ వరుస బెంచిలో మిలటరి వ్యక్తి కూర్చుని ఉన్నాడు. అతనికి తెలుగు మాట్లాడడం తెలుసు. బండి కదిలిన కొంచెం సేపటికి ఓ లావుపాటి అరవై సంవత్సరాల వ్యక్తి, ప్రక్కన అతని మనుమరాలు పదహారు సంవత్సరాల అమ్మాయి ప్రక్క కంఫార్టుమెంటులో నుండి చాలా వేగంగా వచ్చి సామ్యేలును కోపంగా ఏదో అని వెళ్ళి అవతల భాగంలో కూర్చున్నాడు.

# బీదలను కటాక్షించువాడు ధన్యుడు

1986వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృష్ణా జిల్లా విజయవాడలో స్థాపించబడిన డా॥ యన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయం సౌత్ ఈస్ట్ ఆసియా దేశాలన్నిటిలోను ప్రప్రథమ మెడికల్ యూనివర్సిటి. దీనికి ప్రప్రథమ ఛాన్సలర్ డా॥ నందమూరి తారక రామారావుగారు. ప్రప్రథమ వైస్‌ఛాన్సలర్ రాష్ట్రపతి డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి అల్లుడైన డా॥ కె.యన్.రావు గారు. ప్రప్రథమ రిజిస్ట్రార్ డా॥ ప్రశాంత్ మహాపాత్రో, ఐ.ఎ.యస్. గారు.

మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో స్థాపించబడిన మెడికల్ యూనివర్సిటీలన్నీ ఈ యూనివర్సిటిని అధ్యయనం చేసిన తర్వాతనే స్థాపించబడ్డాయి. స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్, మెడికల్ కౌన్సిల్, డెంటల్ కౌన్సిల్, నర్సింగ్ కౌన్సిల్ మొదలైన సంస్థల యొక్క రూల్సు ప్రకారం ఈ యూనివర్సిటీ నడుస్తుంది. మన రాష్ట్రంలోని వైద్యవృత్తికి సంబంధించిన కళాశాలలన్ని ఈ యూనివర్సిటీ రూల్సు ప్రకారం నడుస్తాయి. ఎవరైనా వైద్య వృత్తికి సంబంధించిన కళాశాలను స్థాపించాలంటే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, తత్సంబంధిత కౌన్సిల్ మరియు యూనివర్సిటీ కలిసి వివిధ విషయాలను పరిశీలనచేసిన తర్వాతనే అది సాధ్యమౌతుంది.

వైద్యవృత్తికి సంబంధించిన కళాశాలల్లో ప్రవేశించాలని ఆశించే విద్యార్థులందరికీ ప్రతి సంవత్సరం కౌన్సిలింగ్ జరపటం, సీట్లు కేటాయించటం, పరీక్షలు పెట్టడం, డిగ్రీలు ఇవ్వడం మొదలైన పనులను ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ప్రభుత్వ రంగంలో స్థాపించబడిన ఈ రాష్ట్రస్థాయి యూనివర్సిటీ సర్వీసులో ప్రభువు కృపను బట్టి ఉద్యోగాన్ని పొందిన ప్రప్రథమ దేవుని బిడ్డ సహో. పల్లె జాన్ బెంజమెన్ గారు కాగా ప్రభువు కృపను బట్టి ఆ తరువాత ఉద్యోగాన్ని పొందిన దేవుని బిడ్డలు వరుసగా 1) సహో. నామాల బేబి విజయలక్ష్మి గారు 2) సహో. బొకినాల ఇశ్రాయేలు గారు 3) సహో. దోమతోటి శ్యాంసన్ రాజు గారు 4) సహో. అవనిగడ్డ కృపాసాగర్ గారు 5) సహో. చిటికెల సామ్యేలు గారు 6) సహో. దేవరపల్లి దేవసుందరబాబు గారు 7) సహో. పర్సా యెమీమా గారు 8) సహో.ప్రగడ లూర్డు కిశోర్ గారు 9) సహో. జిల్లెళ్ళ సుసన్నా రామర్స్ గారు 10) సహో. కొండెపాముల జ్యోతి గారు మరియు ఇంకొంత మంది సోదర, సోదరిలు ఉన్నారు. వీరంతా ఎంతో కఠినమైన వ్రాత పరీక్షలు వ్రాసి, సెలక్షన్ బోర్డు ఇంటర్యూలో పాల్గొని అధికారపూర్వకముగా ఉద్యోగములో ప్రవేశించారు.

ఈ దేవుని బిడ్డలందరూ ప్రభువు ప్రార్థనయందు మెండైన ఆశక్తిగలవారు. వారి వ్యక్తిగత భక్తిగల సాక్ష్య జీవితానికి నిదర్శనంగా 1987వ సంవత్సరములో సహో. శ్యాంసన్ రాజుగారి ప్రోత్సాహంతో "యూనివర్సిటీ ప్రేయర్ సెల్" ను స్థాపించి ప్రతీ రోజూ లంచ్ అవర్‌లో ఒకచోట కూడుకొని ఏరోజుకారోజు విజ్ఞాపన ప్రార్థనాంశ ములను తయారుచేసుకొని, కీర్తనపాడి, దేవుని పరిశుద్ధవాక్యాన్ని చదువుకొని, ఆ దిన ప్రార్థన అంశముల నిమిత్తమై ఒకరి తరువాత మరొకరు అందరూ ప్రార్థనచేసిన తరువాతనే భోజనం చేస్తారు.

ప్రతిదినం తప్పనిసరిగా ఉండే ప్రార్థనా అంశ మేమంటే.. "యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ గారు మొదలుకొని చిట్టచివరి ఉద్యోగి వరకూ అందరూ ప్రభువు చేత ఆకర్షింపబడి, ఎప్పటికైనా ఆయనను అంగీకరించి, మారుమనస్సుపొంది, ఆయనిచ్చే ఉచితరక్షణను పొంది, దేవునిబిడ్డలుగా జీవించాలని". నూటికి 98 మంది అన్యులైన సహోద్యోగుల మధ్య ఎన్నో సంవత్సరాలుగా వీరు చేయుచున్న ఈ విధమైన ప్రభువు ప్రార్థనను బట్టి వీరందరిని నా మనసారా అభినందిస్తున్నాను. ప్రభువు వీరిలోని ప్రార్థనా ఆత్మను మరింతగా బలపరచును గాక!

యూనివర్సిటీలో దేవునిబిడ్డలైన ఉద్యోగులందరిలోకి సహో.శ్యాంసన్‌రాజు గారు, కృపాసాగర్ గారు, ఇశ్రాయేలుగారు, దేవసుందరబాబు గారు మరియు లూర్డ్ కిశోర్ గారు అనే ఐదుగురు స్నేహితులు ప్రభు ప్రార్థనయందే గాక ప్రభు సేవ యందునూ, సమాజ సేవ యందునూ అత్యంత ప్రత్యేక ఆసక్తి గలవారైనందున ప్రభువు వారికి ఇచ్చిన నడిపింపు ద్వారా తమ సమయాన్ని, ధనాన్ని ప్రభు సేవకొరకై, సమాజ సేవ కొరకై సంతోషంగా ఖర్చుచేయుచూ ముందుకు సాగిపోతున్నారు.

ఈ ప్రక్రియలో వీరు వివిధ రైల్వే స్టేషన్లలోనూ, బస్‌స్టేషన్‌లలోను, ఆసుపత్రులలోను, జైళ్ళలోను సువార్త

కరపత్రికలను పంచటం వివిధ గ్రామాల్లో అన్యులకు మాత్రమే పరిశుద్ధ బైబిల్ గ్రంధాలను ఉచితముగా పంచటం, సుదూర కొండప్రాంతాలలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించటం, ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంచటం, వారి స్వస్థతకై ప్రార్ధనలు చేయటం, నెలకొక్కసారి ఉపవాస కూడికలు ఏర్పరచుకొని ఆత్మీయంగా బలపడటం, పేద పాస్టర్లకు ఆర్ధిక సహాయం అందించటం, పేదలైన బైబిలు పాఠశాల విద్యార్ధులను పోషించటం, ఆయా చదువుల్లో ఘన విజయాలు సాధించిన పేద క్రైస్తవ విద్యార్ధులను కనుగొని గోల్డ్ మెడల్స్, క్యాష్ ప్రైజ్‌ల ద్వారా సత్కరించటం, భక్తిగల పేద క్రైస్తవ విధవరాండ్రకు ఆర్ధికసహాయం అందచేయటం, ప్రభువు వాక్య పరిచర్యకై వివిధ సంఘాలు దర్శించటం మొదలైన ప్రభువుకు బహు యిష్టమైన పనులు చేయటం ఈ ఐదుగురు స్నేహితుల యొక్క నిత్య ప్రయాసయైయున్నది.

వీరందరూ ఎలాంటి అభ్యంతరకరమైన అలవాట్లకు లోబడనివారిగా ఉంటూ, ప్రభువు నామమునకు మహిమకరంగా తమ ఉద్యోగధర్మాన్ని నిర్వర్తించుకుంటూ వర్ధిల్లుచున్నారని తెలుసుకొని నేను స్వయంగా పరిశీలించిన మీదట వీరి నిప్పులాంటి, నిత్య, సత్య, భక్తి జీవితానికి ముగ్ధుడనై సంతోషిస్తున్నాను. ప్రభువు వీరిని మరింకా వర్ధిల్లజేయును గాక! ప్రభువు తన నామ మహిమార్ధమై వీరిని మరింకా గొప్పగా వాడుకొనునుగాక!

చాలామంది క్రైస్తవ యువతీ యువకులు ఈనాడు ఎంతో జ్ఞానం కలిగి దేశవిదేశీ చదువుల్లో ముందంజ వేస్తూ బలమైన ఉద్యోగాలు చేసుకుంటూ ఆర్ధికంగా ఎదిగిన స్థితిలో ఉంటున్నారు. బహుశా వారి తల్లిదండ్రులు, వారి సంఘ కాపరులు, వివిధ సంఘాలు ఏర్పాటు చేసిన ప్రార్ధన గోపురాల్లోని ప్రార్ధనాయోధులు వారి అభివృద్ధి కొరకై ఎంతో ప్రార్ధించి ఉంటారు. తమ పిల్లల ఎదుగుదలకు సంతోషిస్తున్న తల్లిదండ్రులు వారి వివాహాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేయటం, ఖరీదైన ఇళ్ళు, బళ్ళు, కార్లు, పొలాలు, ప్లాట్లు, అపార్టుమెంట్లు సంపాదించుకోవటం, వారంతా సమాజంలో ఐశ్వర్యవంతులుగా, సంతోషంగా, తృప్తిగా, భక్తిగా జీవిస్తుండడం గమనిస్తుంటే ఎంతో ఆశ్చర్యం, ఎంతో సంతోషం కలుగక మానదు. దేవునికి స్తోత్రం! ఇది నిజంగా దేవుని ఆశీర్వాదమే!

సమాజంలో క్రైస్తవులకు చాలా మంచిపేరుంది. తాము నమ్ముకున్న ప్రభువుపై అపారమైన విశ్వాసం గలవారనీ, ఆ ప్రభువుకి మాత్రమే భయపడతారనీ, ప్రభువు సేవకై విరాళములు విరివిగా ఇస్తారనీ...... ఎంతైనా ఉత్సాహంగా ఖర్చుచేస్తారనీ.......

అయితే, విచారకరమైన విషయం ఏమంటే – ఈనాటి క్రైస్తవులు పైనుదహరించిన మంచి గుణగణాలతోనే సరిపెట్టు కొనుచున్నారేగాని, బీదలను గురించి, దీనులను గురించి, దరిద్రులను గురించి, అల్పులను గురించి, దిక్కుమాలిన వారిని గురించి, నిరాధారులను గురించి, వస్త్రహీనులను గురించి, జీవనోపాధి జరగనివారిని గురించి, ప్రభువుపైనే పూర్తిగా ఆధారపడి సేవచేసే ప్రభుసేవకులను గురించి, ప్రభువుపై అత్యంత భక్తిగలవారై న్యాయంగా జీవించుట వలన సాధారణం గా కలిగే బీదరికం వల్ల బీదలైన ప్రభు భక్తులను గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఇప్పటికైనా మించిపోయిందిలేదు. దేవుని వాక్యాను సారమైన "బీదలకు సహాయపడటం" అనే విషయంలో కూడా క్రైస్తవులు తగినంత శ్రద్ధబూనితే ఎంతైనా బాగుంటుంది. ఎందుకంటే క్రైస్తవులు సత్క్రియలందు ఆసక్తి గలవారని (తీతు 2:14), మేలు చేయుటయందు విసుగనివారనీ (గలతీ 6:9), తమకొరకే కాదు ఎదుటివాని కొరకు మేలుచేయ చూచుకొను వారని (1కొరింథి 10:24) సత్కార్యములు చేయుట విషయంలో తమకుతామే ఇతరులకు మాదిరిగా కనుపరచుకుంటారనీ (తీతుకు 2:8), దేవుని వాక్యమే సెలవిస్తోంది గనుక. మరియు, బీదలను ఆదుకుంటే ఎన్నో మేళ్ళున్నాయని, ఆదుకోకపోతే ఎన్నో కష్టాలున్నాయనీ దేవుని వాక్యమే సెలవిస్తోంది కనుక గుర్తించ వలసిన అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే బీదలను, దీనులను, దరిద్రులను, అల్పులను, దిక్కుమాలినవారిని, నిరాధారులను, వస్త్రహీనులను, జీవనోపాధి జరగనివారిని, ప్రభువుపైనే పూర్తిగా ఆధారపడి సేవచేసే ప్రభుసేవకులను, ప్రభువుపై అత్యంత భక్తిగలవారై న్యాయంగా జీవించుట వలన సాధారణంగా కలిగే బీదరికం వల్ల బీదలైన ప్రభు భక్తులను దేవుడే సృష్టించారనికూడా దేవుని వాక్యమే సెలవిస్తోంది. కాబట్టి దేవుని సృష్టిని క్రైస్తవులు తప్పనిసరిగా గౌరవించాలి, ఆదరించాలి, ఆదుకోవాలి, సహాయపడాలి! దేవుని ఆజ్ఞలను శిరసావ హించాలి!!

# శ్రీ నిమ్మగడ్డ సత్యాచారి సాలమన్ రాజు

**విజయవాడ**

కృష్ణాజిల్లా పామర్రు ప్రక్కన ఉన్న ఊరు నల్లకుంట గ్రామము. రావూరి ఏకాంబరముగారు ఆ ఊరు నుండి వచ్చినవారే! వారి తల్లిదండ్రులు ఆజానుబాహులు. మాటతో లోకాన్ని జయించారు. బ్రాహ్మణుల పొలాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవారు. కొంతకాలానికి ఆ బ్రాహ్మణులలో మగవారు మాట పలుకుబడి లేనివార య్యారు. అమాయకులుగా జీవించి, కౌలుదారులు తమకి ఇచ్చిన దానితో సరిపెట్టుకొనేవారు. మగవారు మరణించిన తరువాత విధవలు మిగిలినారు. వారు కౌలు కొరకు వెళితే – లేదు పొమ్మన్నారు. భూములు మావే అన్నారు. మా భూములు మావే అన్నారు. మా భూములు కదా! అంటే వారిని తరిమేశారు.

ఊరి వెలుపలికి వెళ్ళిన హక్కుదారులు ఊరి బయట తమకు అన్యాయం చేసిన వారివైపు తమ చెంగులు దులిపి శపించారు. వెంటనే పెద్దపిడుగు పడి వారి పశువులన్నీ మరణించాయి. వారిని నాశనము వెంటాడింది. వారిలో ఒకరిని చౌదరులు చంపేశారు. ఆ రోజుల్లో 'బందరు పంతులు' అనే ఓ ఆసామి తన కుటుంబాన్ని వదలి అనాథులైన నిమ్నజాతి పిల్లలను చేరదీసి, సంరక్షించి చదువు చెప్పసాగాడు. అనాథ అయిన 'ఏకాంబరము' అక్కడ చదివాడు. చదువులో దిట్ట.

దశరథ రామయ్య చౌదరిగారు అభ్యుదయవాది. ఏకాంబరమునకు చదువుకోవడానికి సహాయపడ్డాడు. ఏకాంబరము ఇంటర్‌లో పరీక్ష ఫీజు కట్టవలసి వచ్చింది. చౌదరిగారి ఇంటికి వెళ్ళాడు. చౌదరిగారు ఇంటిలో లేరు. సంగతి తెలుసుకున్న చౌదరిగారి భార్య తన మెడలోని బంగారు గొలుసు తీసి ఇచ్చి ఫీజు కట్టమన్నది. ఏకాంబరము 'డిగ్రీ' చదివాడు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో గ్రూపు 1 పరీక్ష పాసయ్యాడు. అంబేద్కర్ భావాలు బాగా అంటినవి. ఆ పార్టీలో చేరాడు. ఉద్యోగం చెయ్యనన్నాడు. అయితే దశరథ రామయ్య చౌదరిగారు మద్రాసు ఇంటర్వ్యూకి తీసుకొని వెళ్తే అక్కడనుండి పారిపోయివచ్చారు.

నిమ్మకూరు ప్రక్కన ఉన్న గ్రామములోని దాసి నాంచారమ్మను వివాహం చేసుకున్నారు. వీరికి అయిదుగురు సంతానము. మొదట ఆడపిల్ల సంతానము. తర్వాత మగపిల్లవాడు. తర్వాత ఆరు సంవత్సరాలకు గర్భం ధరించి విజయవాడ మేరిమాతకు – కుమార్తె పుడితే మేరిమాత పేరు పెట్టుకొంటానని మ్రొక్కుకున్నది. 1956 ఫిబ్రవరి 23న ఆడపిల్ల పుట్టినప్పుడు లక్ష్మీ నలంద అని పేరుపెట్టారు. స్కూలులో చేర్చేటప్పుడు సి.యస్.ఐ. వారి హాస్టల్‌లో అయితే భద్రంగా ఉంటుందని అందులో చేర్చారు. 'నలంద' హిందువు అయినా బైబిలు చదవటంలో, కంఠత చెప్పు పోటీలో మొదటి బహుమతి పొందినప్పటికి అన్యుల పిల్లకి మొదటి బహుమతి ఇవ్వటం ఇష్టం లేక రెండవ స్థానంలో పెట్టారు.

పదవతరగతి తర్వాత ఏలూరులోని సెయింట్ థెరిస్సా లో ఇంటర్‌లో చేర్చాడు. తండ్రి ఆమెను డాక్టరు చదివించాలని ఆశపడ్డాడు. కాని అందుకు తగిన ర్యాంకు రాలేదు. నందిగామలో డిగ్రీ చదివి, విశాఖపట్టణంలో పి.జి. చెయ్యడానికి లేడీస్ హాస్టల్‌లో చేరింది. ఆ సమయంలో ప్రస్తుతం ప్రకాశం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా॥ సోనార్‌బాబు రిటైర్డుగారి భార్య చెల్లెలయిన శ్యామల గారు మునిసిపల్ కమీషనరేట్‌లో పనిచేస్తున్నారు. ఆమె పెనిమిటి ప్రసన్నకుమార్ ఇంజనీరు. శ్యామలమ్మ ప్రభుసేవా సక్తితో ఉద్యోగం మానివేసింది. ఆమె యూనివర్సిటి లేడీస్ హాస్టల్‌ని తరుచుగా దర్శిస్తూ యేసయ్యను గురించి పవిత్రతను గురించి చెప్పుచుండేది. వారి ద్వారా నలందా దేవునిలో స్థిరపడింది.

విజయవాడ వాస్తవ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు కేథరీనా దంపతులు విశ్వబ్రాహ్మణులు, బ్రాహ్మణ అగ్రహారములో నివశించారు. వెంకటేశ్వర్లుగారి కుమారునికి చినతాత సత్యాచారి పేరు కలిసేటట్లు సత్యాచారి సాలమన్

రాజు అని పేరు పెట్టారు. వెంకటేశ్వర్లు గారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో పనిచేసేటప్పుడు అంబేద్కర్ గారి ఆశయాలు కలిగియుండేవారు. చురుకైన కార్యకర్తగా ఉండేవారు. అదే ఆశయాలు అదేబాటలో ఉన్న ఏకాంబరం గారు వెంకటేశ్వర్లు గారిని తన శిష్యుడు, రెడ్డి కులస్థుడైన బాలస్వామి ఇంటిలో అద్దెకు చేర్చాడు. వెంకటేశ్వర్లు గారు సాలమన్‌రాజు జన్మించిన పదకొండు నెలలకే పరమ పదించారు. కేథరిన్ అమ్మగారు ఎలిమెంటరీ స్కూలు టీచరుగా పనిచేస్తూ తన కుమారుని క్రమశిక్షణలో దైవభక్తితో పెంచినది. చిన్నతనం నుండి నీతి నిజాయితీలను గురించి బోధించింది.

1977లో ఏకాంబరముగారు బందరులో కాపురం పెట్టారు. తన కుమార్తె నలందను విశాఖలో చదివిస్తున్నారు. సాలమన్‌రాజు విజయవాడ లయోలాలో బి.ఎ. విశాఖలో యం.ఎ. చదివి పేపరులో ప్రకటన చూసి ఆర్.టి.సి. ఉద్యోగం కొరకు దరఖాస్తు చేయగానే దేవుని సహాయం వలన ఉద్యోగం వచ్చినది. సాలమన్ రాజుగారు ఆర్.టి.సి. లో ట్రైనింగ్ కొరకు హైదరాబాదు వెళ్ళారు.

1979లో జూన్ నెల 6వ తారీఖున సాలమన్‌రాజు నలందల వివాహము జరిగినది. రాజంపేట నూజివీడు జగ్గయ్యపేటలో డిపో మేనేజరుగా కాపురం పెట్టారు. సాలమన్‌రాజు సౌమ్యంగా కనిపించినా ఆయనకు విపరీతమైన కోపం వస్తుండేది. ద్వేషించినా అంతే! అయితే భార్య నలందను బహుగా ప్రేమించాడు.

వివాహజీవిత ప్రారంభం నుండి మూడుసార్లు అబార్షన్ అయినది. నర్సారావుపేట డిపోలో పనిచేసేప్పుడు డేవిడ్‌రాజు అనే టీచరుతో స్నేహము అయినది. ఆయన స్నేహితుడు ఆలెక్స్ వినుకొండ నుండి విచ్చి వీరిని కలిసేవాడు. ఆయన కూడ టీచరుగా పనిచేస్తున్నాడు.

నాల్గవసారి గర్భిణి అయిన నలంద మరలా అబార్షన్ అవుతుంది అని అనుకొనినందున డేవిడ్‌రాజు సహాయంతో ఓ నర్సును ఇంటికి తీసుకొనివచ్చాడు. ఫాదర్ విలియమ్స్ రెంటచింతల హైస్కూలులో హెడ్‌మాస్టరుగా పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు నర్సారావుపేటలోని మేనల్లుని దగ్గరకు వస్తాడు. ఆయనతో నలందకు ప్రార్థన చేయించాలని కోరారు. ఒకరోజు తన స్నేహితుడు చౌదరితో సాలమన్‌రాజు గారు సినిమాకు వెళ్ళారు. అప్పుడు విలియమ్స్‌గారు నర్సారావుపేట వస్తే సినిమా హాలు నుండి సాలమన్‌రాజు గారిని పిలిపించి నలందకు ప్రార్థన చేస్తే ఆమె పడిపోయింది. అప్పుడు విలియమ్స్‌గారు నలందను దుష్టశక్తి ఆవరించి యున్నందున ఆమె కడుపులో బిడ్డ నిలవటం లేదు. ఆయన ప్రార్థనతో సాతానును వెళ్ళగొట్టినందున నలంద తన మొదటిబాబు రాజా విజయానంద్‌ని 1983 జూన్ 8న ప్రసవించింది. తర్వాత 1985 సెప్టెంబరు 21 రెండవ బాబు జ్ఞానరాజకిషోర్ జన్మించాడు. విలియమ్స్ గారు సాలమన్‌రాజు గారిని సినిమాహాలు నుండి పిలిపించి ప్రార్థించిన నాటినుండి నేటివరకు సినిమాహాలుకు వెళ్ళలేదు. అసలు దేవునికి మానవునికి గల సంబంధము – దైవప్రేమ, సిలువ మార్గం, యేసుతో సహకారము అన్ని సంతరించాయి. దేవుని భయములో జీవించసాగారు.

1994 సెప్టెంబరు 21వ నిజాంబాద్‌లో పనిచేస్తు న్నారు. అప్పుడు డిపోకి డ్రైవర్లు కండెక్టర్‌ల నియామకం జరుగుచున్నది. అందువలన అక్రమ మార్గములో సాలమన్ రాజుగారి కేడర్‌లోని వారు చాల డబ్బు సంపాదిస్తారు అనుకొని 'నక్సలైట్లు' ఆయనకు మనిషి ద్వారా ఒక ఉత్తరం పంపించారు.

ఓరోజు ఉదయం సాలమన్‌రాజు గారు, ఆయన భార్య తమ పిల్లలిద్దరికి వీడ్కోలుపలికి చర్చికి వెళ్ళి పరిశుద్ధ జలం తీసుకొని ఇంటివద్ద నక్సలైట్లు వచ్చి తమని తీసుకొని వెళ్ళి చంపేస్తారని పిల్లలు అనాథులు అవుతారని కండ్లవెంబడి ధారగా నీరు ప్రవహిస్తుండగా మౌనంగా కూర్చున్నారు. ఈ సంగతి ఎవరికి తెలియదు. ఎవరికైనా చెప్పినా చంపుతా మన్నారు. చెప్పకపోయినా యాభైవేల రూపాయలు ఇవ్వక పోతే చంపుతారు. తన దగ్గర డబ్బులు లేవంటే నక్సలైట్లు నమ్మరు. కనుక దేవుని ధ్యానిస్తూ ఇంట్లో ఉండగా ఓ యవ్వనస్తుడు నేరుగా ఇంట్లోకి వచ్చి ఇంట్లో అన్ని గదులు పరీక్షించాడు. చినిగిపోయిన సోఫాలు, పాత బ్లాక్ అండ్ వైట్ టి.వి. ని చూసి వెళ్ళాడు.

తర్వాత ఫోను వచ్చింది. ఆ శబ్దం కత్తి గుండెల్లో దిగినంత బాధగా ఉండినది. తర్వాత ఒక ఉత్తరం వ్రాసి పంపించారు. 'మీలాంటి యదార్ధపరులైన ఆఫీసర్లు సమాజానికి కావాలి. మీకు మా అభినందనలు. మీకు ఏదైనా సహాయం కావలసివస్తే మమ్ములను కలవండి' అని వ్రాశారు.

నర్సారావుపేటలో ఉన్నప్పుడు పరిపాలన సంబంధము గా ఉద్యోగుల మీద చర్య తీసుకొనినందున వారు ఆగ్రహించి పగబట్టి సాలమన్‌రాజు గారిని కొట్టాలనుకున్నారు. ప్రతి ఉదయం చర్చికి ప్రార్ధనకు వెళ్తాడని తెలుసు గనుక మధ్యమార్గములో సమాధులలో నుండి నడిచేటప్పుడు అలా చెయ్యాలనుకున్నారు. సాలమన్‌రాజు గారు ఒంటరిగా ఉదయం చర్చికి బయలుదేరినప్పుడు ప్రజల మధ్య నడిచే ఆయన కనిపించాడు కానీ, ఒంటరిగా సమాధుల మధ్య నడిచేటప్పుడు ఆయన వారి కండ్లకు దేవుని శక్తివలన కనపడలేదు. ఉదయాన్నే సాల్మన్‌రాజుగారు ఒంటరిగా చర్చికి వెళ్తూ జనం మధ్యలో కనిపించాడు, కాని ఒంటరిగా సమాధుల మధ్య నడిచేటప్పుడు దేవుని శక్తి వలన వారి కళ్ళకు ఆయన కనబడలేదు. ఆ విధంగా ఆయనకు కీడు తలపెట్టిన వారినుండి దేవుడు సాల్మన్‌రాజుగారిని కాపాడాడు.

2004 జూన్ 6న వారి వివాహ సిల్వర్ జూబ్లి జరిగింది. జూన్ 7న విజయవాడలో ఒక వివాహమునకు లక్ష్మీనలంద హాజరయింది. 8న పెద్దబాబు పుట్టినరోజు. సాయంకాలం ఒంగోలు నుండి తన పెనిమిటి సాల్మన్‌రాజు గారు సాయంకాలానికి ఒంగోలు రావాలని ఫోన్ చేసారు కాని కొన్ని కారణాల వల్ల ఆ సాయంకాలం ఒంగోలు చేరకుండా మరునాడు ఉదయం 6 గంటలకు తన అన్నగారి 16సంవత్సరాల కుమార్తె పావనిని వెంటబెట్టుకొని పినాకినిలో ఒంగోలు బయలుదేరారు. 8-20కి పినాకిని ఒంగోలు చేరింది. బి.పి.కొంచెం ఎక్కువగా ఉన్నందున కండ్లు మూసుకొని కిటికి ప్రక్కన కూర్చుంది. ఒంగోలు స్టేషన్ నుండి రైలు మరల బయలుదేరినప్పుడు కండ్లు తెరచి చూస్తే బండి ఫ్లాట్‌ఫారం దాటి వెళ్తున్నది. అయినా ఏమి తొందర పడకుండా శింగరాయ కొండలో దిగి వెనక్కి ఒంగోలు వస్తాము అని తన మేనకోడలుతో చెప్పి, లేచి వాకిలి వద్దకు వెళ్ళి కొంచెంసేపు వెనక్కు వెళుతున్న స్టేషన్ చూచి సీటువద్దకు వెళ్ళటానికి వెనక్కి తిరగబోతుండగా ఎవరో గట్టిగా బయటకి తోసివేసినట్లుగా రైలు పెట్టెలో నుండి బయటకు పడిపోయింది. రైల్లోని వారు గొలుసు లాగినా కూడ రైలు ఆగలేదు. అయితే రైలులో ఉన్నవారు ఆమె మేనకోడలు పావనికి సెల్ ఇచ్చి విజయ వాడలో ఉన్న ఆమె తండ్రికి ఫోన్ చేసి చెప్పించారు. ఆ అమ్మాయిని సింగరాయకొండలో రైలు దించి ఒంగోలు పంపించారు.

రైలులో నుండి క్రిందపడిన నలందా శరీరమంతా గాయాలతో పడివుంది. చలనం లేకుండ పడివున్న నలందను చూచిన వారు ఆమె చనిపోయిందని తలంచారు. కాని ఎముకలు విరిగిన చెయ్యి కొంచెం కదలటం చూచి ఆమె దగ్గరగా వచ్చినప్పుడు ఆర్.టి.సి.రీజనల్ మేనేజరు సాల్మన్ రాజుగారు అని చెప్పి ఆయన సెల్‌నెంబర్ చెప్పి ఇక మాట్లాడ లేదు. రైల్వే పోలీసులు వచ్చి ట్రాలీలో ఆమెను ఎక్కించి, ఆటోలో వెంటనే ఆమెను గవర్నమెంటు ఆస్పత్రికి తీసికొని వెళ్ళారు. సింగరాయకొండ నుండి పావని కూడ గవర్నమెంటు ఆస్పత్రి చేరింది. నలందగారు రైలునుండి పడిన సమయంలో గన్నవరంలో స్త్రీలకూటం జరుగుచున్నది. ఆ కూటములో ఓ స్త్రీ లేచి 'బ్రదర్, నేను దర్శనంలో ఒక స్త్రీ రైలు నుండి క్రిందపడినట్లు, ప్రార్ధన చెయ్యమని అడుగుచున్నది' అన్నది. 'ఇప్పుడు కూర్చోమ్మా! కూటము అయిన తర్వాత మాట్లాడదాం' అన్నాడు డేవిడ్‌రాజుగారు. కూటము అయిపోయిన తర్వాత దర్శనం వచ్చిన స్త్రీ 'మా యింట్లో ఎవరో అపాయంలో ఉన్నారు ప్రార్ధించండి' అన్నది. ఇంతలో నలంద తమ్ముడు డేవిడ్‌రాజు గారికి ఫోన్ చేసి 'మా అక్క ఒంగోల్లో రైలునుండి పడిపోయింది ప్రార్ధించండి' అని అడిగాడు.

ఒంగోలు సెయింట్ జేవియర్స్ స్కూల్ టీచర్ గారైన రోజమ్మగారికి సాల్మన్‌రాజుగారు ఫోన్ చేసి జరిగిన సంగతి చెప్పి గవర్నమెంట్ హాస్పటల్‌కి వచ్చారు. రోజమ్మగారు, వారి స్టాఫ్ అందరూ హాస్పిటల్‌కి వచ్చారు. వారిని చూచిన నలంద అపస్మారక స్థితిలోనే 'విలియం ఫాదర్ వచ్చారా?' అని అడిగింది. అప్పటికే ఆయన చనిపోయి పద్నాలుగు

సంవత్సరాలు గడిచాయి. ఆయన ప్రార్ధన చేస్తే స్వస్థత కలుగుతుందని నలంద నమ్మకం. మరణించే ముందు ఇచ్చే 'అవస్థా అభ్యంగనము' అడిగింది. పళ్ళన్నీ ఊడిపోయి నోరంతా నెత్తురుతో ఉన్నందున పూర్తి అభ్యంగనము ఇవ్వలేదు.

పోలీసు వారు ఆమెను ఏవేవో ప్రశ్నలు అడుగుతున్నారు 'మిమ్మల్ని ఎవరైనా బయటకు త్రోసివేశారా?' అని అడిగారు. 'ఎవరో బలంగా బయటికి తోసినట్లుగా అనిపించింది కాని మనుష్యులు కారు' అని చెప్పి తన కుమారుని దగ్గరకు రమ్మని 'నాని (పెద్దకుమారుడు), నాన్న జాగ్రత్త ' అని అప్పగింతలు పెట్టి కళ్ళు మూసుకుంది నలంద. డాక్టరు నాడి చూసి చెయ్యి వదిలాడు మరణించిందని.

అయితే గుంపులో నిలుచుని ఉన్న భర్త సాల్మన్‌రాజు గారు ఒక్క ఉదటున జనాన్ని నెట్టుకొని ముందుకు దూకి రెండు చేతులు నలంద మీదుగా చాచి, ఏదో తెలియని భాషలో పెద్దగా మాట్లాడి, 'మరణదూతా, నువ్వు వెళ్ళిపో' అని అరచాడు. ఎక్కడో తెలియని ప్రాంతములో ఉన్న నలందకి ఆ స్వరం వినబడింది. మరలా 'మృత్యువా! యేసు నామమున నిన్ను శాసిస్తున్నాను' అని ఆయన పలకటం నలంద విన్నది. ఆమెకి మరలా శ్వాస ప్రారంభమైనది. డాక్టరు గబగబ వచ్చి ట్రీట్‌మెంట్ ప్రారంభించారు. ఇంటెన్సివ్ కేర్‌లో వుంచి రెండ్రోజులు గడిస్తేకానీ చెప్పలేము అన్నారు.

అప్పటికి చాలకాలం క్రితం ఒక అవసరం నిమిత్తం ప్రావిడెంటు ఫండు లోనుకొరకు సాల్మన్ రాజుగారు అప్లై చేసియున్నారు. ఆ డబ్బు ఆ రోజే చేతికివచ్చింది. నలందగారిని గుంటూరుకు అంబులెన్సులో ఒక నర్సు, ఒక డాక్టరుగారితో కలసి బయలుదేరారు. గుంటూరు హాస్పిటల్ వారు ఆమె రైలుక్రింద పడి ముక్కలు ముక్కలుగా అయివుంటుందనుకొని సిద్ధంగా ఉన్నారు. రక్తం కూడ సిద్ధం చేసారు. కాని ప్రభువు కృప వలన రక్తంతో పని లేకపోయింది. తుంటి ఎముకను తీసి చేతికి వేసారు. రెండు రోజుల వరకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉంచారు. కాలి కండలు తెగిపోయాయి. 14 రోజులు డాక్టరుగారే స్వయంగా బ్యాండేజ్ చేసారు. మెదడుకు తగిలిన దెబ్బవల్ల ఆమెకు నొప్పి తెలియలేదు. 15 రోజుల తర్వాత నొప్పి తెలియడం ప్రారంభమైనది. ఆమె కాళ్ళు చేతులు బ్యాండేజెస్‌లో ఉన్నప్పుడు – ఆమె మాటి మాటికి సిలువలో యేసుప్రభువు కాళ్ళలో చేతులలో చీలలతో ఎంత బాధ పడినాడో అనుకొనేది.

ఒంగోలు వచ్చిన తర్వాత రోమన్ కాథలిక్ సిస్టర్స్ ఉండే చోట డాక్టరు గారి క్వార్టర్సు ఖాళీగా ఉన్నందున సాల్మన్‌రాజు గారి మీద గౌరవంతో ఆ క్వార్టర్స్‌లో నలందని ఉంచారు. అందువలన ఆమెకు ఎంతో మేలు కలిగినది.

అక్కడ చేరిన రెండవ రోజు ఒక స్త్రీ నలంద మంచం దగ్గరకు వచ్చి మోకరించి భాషలలో ప్రార్ధించిన తర్వాత 'నీ పూర్వ నివాసము చీకటి ఆవరించినప్పుడు, స్థలం మార్పిడి చేసింది నేను కాదా?' 'నీ మెదడు ఛిద్రం అయినప్పుడు స్వస్థపరచింది నేనే కదా!' అని ఆమె భాషలో ప్రార్ధిస్తుంటే నలందకు ఆ భాష అర్ధమైంది.

ఆరునెలలు ఇద్దరు సిస్టర్సు నలందాకు అటెండు అయ్యారు. ఆమెకు ఆరునెలలు ఫిజియోథెరపీ చికిత్స చేశారు. మొత్తంమీద దాదాపు ఒక సంవత్సరం తర్వాత ఆమె పూర్తిగా కోలుకున్నారు. ఇదంతా గమనించిన కాలనీవాసులు అనేక మంది ప్రభువును హత్తుకొన్నారు. ఇప్పుడు సాల్మన్‌రాజుగారు ఆర్.టి.సి. ఎగ్జుక్యూటివ్ డైరెక్టరుగా రిటైరై విజయవాడలో ఉన్నారు. నేను వారింటికి వెళ్ళిన ప్రతిసారీ ఎవరో ఒక దైవజనులు – వారింట్లో ఉండటం చూశాను. నెలంతట్లో పలుమార్లు వారింటికి ప్రభువు నామమున వచ్చే వారందరికీ నలందగారు ఎంతో ఓపికగా ఆతిధ్యమిస్తూ తనకు రైలు ప్రమాదం ద్వారా చేతికి, కాలికి, మెదడుకు సంభవించిన అవరోధాలను ప్రభువు కృప వలన అధిగమించింది.

ప్రతిరోజూ ఉదయం 6 నుండి 8 గంటల వరకు వారింటిముందున్న రోమన్‌కాథలిక్ చర్చీ ఆరాధనలో పాల్గొంటారు. మరల సాయంత్రం రెండు గంటలు ఇంట్లో దేవున్ని ఆరాధిస్తారు. వారింటికి వచ్చే సువార్తికులకు, వచ్చే పత్రికలకు వారి ఆదాయం నుండి ఎంతో ఖర్చు చేస్తారు. అందువలన నేడు ఆ స్థాయి ఉద్యోగుల ఇళ్ళలో వుండే ఏ ఆడంబరాలు లేవు. అయినా వారింటి లోపలికి వచ్చువారు వెలుపలికి వెళ్ళువారు దీవించబడుదురు అన్న వాగ్దానం నెరవేరుట చూశాను.

# నాట్యం తరువాత ఇవాన్

లియోటాల్‌స్టాయ్

అయితే మీరనేది ఒక మనిషి తనంతట తాను మంచిచెడ్డలను గురించి అర్ధం చేసుకోలేడని, పరిస్థితులు అతని మారుస్తాయని అంటారు. అయితే నేనంటాను, ఇదంతా ఒక దైవఘటన అని. నా జీవితం చూస్తే ...

పై మాటలను మా స్నేహితుడు ఇవాన్ వెసిలివిక్ మానవ జీవితం – పరిసరాల ప్రాముఖ్యత లేకుండా ఒక వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని మార్చుకోజాలడు అనే వాదన అనంతరం చెప్పాడు. ఒక వ్యక్తి తనంతటతాను మంచి చెడును అర్ధంచేసుకోలేడని మా ఇవాన్ వెసిలివిక్ తన మనసులో రేగుతున్న ఆలోచనలన్నిటిని తన జీవితములో జరిగిన సందర్భాలకు అన్వయించుకొని చెప్పడం అతని అలవాటు. తను ఒక సంధర్భాన్ని ఎందుకు వివరిస్తున్నాడో ఆ విషయం మరిచిపోతుంటాడు. కాని చెప్పినంతవరకు ఎంతో యదార్ధతతోను ఆలోచనలు రేకెత్తించే విధంగాను చెబుతుంటాడు. అదేవిధంగా ఇప్పుడు కూడా జరిగింది.

'నా జీవితం అంతా చుట్టు ఉన్న వాతావరణం ప్రకారం కాక మరో విధంగా మలచబడింది' అన్నాడు.

'అదేంటి?' అన్నాము.

'ఆ సంగతంతా మీకు అర్ధమయ్యేటట్లు చెప్పాలంటే చాలా విషయాలు మీకు వివరించాలి' అన్నాడు.

'అయితే చెప్పండి వింటాము' అన్నాము. ఇవాన్ కొంచెం ఆలోచించి తల ఆడించాడు.

'నా జీవితగమనమంతా ఒక్కరాత్రిలో మారిపోయింది లేక ఒక ఉదయంలో....' అన్నాడు. 'ఎందుకు, ఏమి జరిగింది?' అన్నాడు మాలో ఒకరు.

'ఏమి జరిగిందంటే – నేను ప్రేమలోపడ్డాను. అంతకుముందు పడలేదని కాదు. ఇది మాత్రం చాలా ప్రత్యేకమైనది. చాలాకాలం క్రితం జరిగింది. ఇప్పుడామెకు పెండ్లయిన కుమార్తెలు కూడా ఉన్నారు. ఆమె 'లెరింకా' బి. అని ఆమె ఇంటి పేరు మాత్రం చెప్పాడు. ఈ యాభయవ ఏడాదిలో కూడా ఆమె చాలా అందంగా ఉంది. ఇక ఆమెకి పద్దెనిమిది ఏండ్ల వయసులో సన్నగా నాజూకుగా, గౌరవప్రదంగా ఆమె నడిచేది అంటే గర్వంగా కాదు. హుందాగా ఉండేది సన్నగా ఉండినను పొడవుగా, చక్కని నవ్వు ఆ నవ్వు మరెవరికి లేదు, రాదు. ఆమె నవ్వినప్పుడల్లా ఆమెకండ్లు మెరిసేవి.

'ఎంతచక్కగా వర్ణిస్తున్నారే' అన్నాడు మా రవి.

'వర్ణనా! ఔను, ఆమె అందాన్ని మీకు నేను సరిగా అందించలేను. చాలాకాలం క్రితం ఏమి జిరిగిందో మీకు చెప్పటానికి ప్రయత్నిస్తున్నాను. అప్పుడు నేను యూనివర్సిటీలో చదువుచున్నాను. మాకు రాజకీయ సంఘాలు ఇంకేమి క్లబ్‌లు లేవు. మేము విద్యార్ధులతో చదువుకోవడం, సంతోషంగా ఉండడం. నేను బాగా డబ్బు, దర్పం ఉన్న అందమైన యువకుడిని. షికారుకు చక్కని గుఱ్ఱం ఉంది. అప్పుడప్పుడు గర్ల్‌ఫ్రెండ్స్‌తో షికారు వెళ్ళేవాడిని. నేను బీరు తప్ప ఏమీ తాగేవాడిని కాదు. అంతేకాని బ్రాందీ, విస్కీ త్రాగేవాడిని కాదు. సాయంకాలం ఎక్కువగా డ్యాన్సు చేసేవాడిని.

'ఆ వయస్సులో ఉన్న మీ ఫోటో చూశాను. చాలా చక్కగా ఉన్నారు' అని ఆయనకు దగ్గర కూర్చున్న స్త్రీ చెప్పింది.

'డ్యాన్సు చెయ్యటానికి నేనెప్పుడు లెరింకాని వెంబడించేవాడిని. ఆ ప్రత్యేకమయిన రాత్రి అంతా ఆమెతో డ్యాన్సు చెయ్యాలని నిశ్చయించుకున్నాను. కాని శరీర సంబంధాలనుగురించి ఎన్నడు ఆలోచించలేదు.'

'ఆమె నడుం చుట్టు చేయివేసి డ్యాన్సు చేస్తూ శరీర విషయం ఆలోచించకుండా ఎలా ఉన్నారు?' అని మాలో ఒకరు అడిగారు.

ఇవాన్ వెసిలివిక్ పెద్దగా కోపంగా అరిచారు. 'నవ సమాజము అంతా ఇంతే ఇప్పటివారు శరీరం గురించి తప్పితే మరి ఏదీ ఆలోచించరు. మా రోజుల్లో అలాకాదు. ఆమెను ఎక్కువగా ప్రేమించే కొలది ఆమె శరీరము విషయం తర్వాత స్థాయిలో ఆలోచిస్తాము. ఈ రోజుల్లో మీరు పాదాలు, కాళ్ళు, ఇవి చూస్తారు. అవన్నీ నాకు తెలియవు. మీరు ప్రేమించే అమ్మాయిని దిగంబరిగా చూడాలని ఆశిస్తారు. నా దృష్టిలో 'ఆల్‌ఫోనస్‌కర్' చెప్పినట్టు ఆయన మంచి రచయిత నేను ప్రేమించిన స్త్రీ తన శరీరానికి మొత్తానికి ఇత్తడి తొడుగు ధరించినట్లు భావిస్తాను అన్నాడు. మేము అలా చెయ్యము. మేము ప్రేమించిన వ్యక్తిని దుస్తులతో కప్పాలని నోవహు మంచి కుమారుడు చేసినట్లు.... ఓ అదంతా మీకు అర్ధంకాదు.

ఆమెతో ఆ రాత్రి ఎక్కువ సమయము డ్యాన్సు చేశాను. సమయమంతా ఆమెతో ఆరాత్రి ఎలా గడిచిపోయిందో తెలియదు. రెండు గంటలయిన తర్వాత ఆమె కూర్చున్నప్పుడు

'భోజయపు ఖర్చు నాది' అన్నాను.

'సరె కాని నన్ను మా వాళ్ళు ఇంటికి తీసుకొని పోకుండాలి కదా!' అన్నది.

'నిన్ను విడిచిపెట్టకూడ దనుకుంటున్నాను' అన్నాను.

'సరే! మీ చేతిలోని విసకర్ర ఇలా ఇవ్వండి' అన్నది.

'క్షమించండి! మీ విసనకర్ర నాతోనే ఉండిపోయినది అని, విసనకర్ర ఆమెకు ఇచ్చాను.

'ఇదిగో!' అంటూ ఆ విసనకర్రలోని ఒక 'ఈక'ను లాగి ఇది మిమ్ములను సంతోషపెడుతుంది అని నా చేతికిచ్చింది.

ఆ ఈకను నా చేతిలోని గ్లౌస్‌లో పెట్టుకొని నేను కృతజ్ఞతలు తెలిపాను. నేను గాలిలో తేలిపోతున్నాను. నా అంత అదృష్టవంతుడు ఈ లోకములో లేడు అని అనుకొన్నాను.

చూడు వాళ్ళు నా తండ్రిని డ్యాన్సు చెయ్యమని అడుగుతున్నారు అన్నది. వాకిలి దగ్గర నిలుచున్న ఓ పొడవాటి అందమైన మిలటరీ ఆఫీసర్ కొంతమంది స్త్రీలతో మాట్లాడు తున్నాడు.

'లెరింకా! ఇలా రా!' అని ఓ ధనవంతురాలు పిలిచింది. లిరింకా వాకిలివద్దకు వెళ్ళింది. నేను ఆమెను వెంబడించాను. 'మీ తండ్రిని నీతో డ్యాన్సు చెయ్యమను' అని ఆమె తండ్రి వైపు తిరిగి 'పీటర్! మీరు డ్యాన్స్ చెయ్యండి' అన్నది. అతను చాలా అందగాడు. మంచి రంగు, పెద్దమీసాలు. నవ్వినప్పుడు కండ్లు మెరుస్తున్నాయి. మేము అతని దగ్గరకు వచ్చినప్పుడు ఆయన – 'లేదు నాకు డ్యాన్సు అలవాటు తప్పినది. చెయ్యలేను' అన్నాడు. ఆయన మిలటరీ ఆఫీసరు.

తరువాత తన వరలో నుండి కత్తి బయటకు తీసి అక్కడ నిలిచియున్న ఓ యవ్వనస్తునికి ఇచ్చాడు. అంతా చట్ట ప్రకారం జరుగవలసినదే కదా అని కుడిచేత్తో కుమార్తె చేయి పట్టుకొని మ్యూజిక్ కొరకు ఆగాడు. డ్యాన్సు మొదలవగానే ఆహాలులో ఉన్నవారంధరు ఆ తండ్రి కూతుళ్ల డ్యాన్సులో మునిగిపోయారు. నేను తన్మయత్వముతో చూస్తున్నాను. అతను ధరించిన బూట్సు చాలా పాతకాలపువి. మంచివన్నీ తన కుమార్తెకు వదిలి తను సాధారణమైనవానిగా ఉన్నాడు అనిపించింది. అవి చాలా చవకబారువి.

డ్యాన్సు అయిన తర్వాత తన కుమార్తె ముఖాన్ని రెండు చేతులతో దగ్గరకుతీసుకొని ముద్దుపెట్టుకున్నాడు. ఆ యవ్వనస్తుని చేతులోని కత్తిని మరలా తీసుకొని తన ఒరలో ఉంచాడు.

తర్వాత లెరింకా నేను కలిసి భోజనపు బల్ల దగ్గరకు వెళ్ళాము. బీరు ప్రారంభించినపుడు ఆమె తన గ్లాసు మీదుగా నన్ను చూస్తుంది అని గ్రహించాను. ఆమె నన్ను ప్రేమిస్తోంది. నేను ఆమెను ప్రేమిస్తున్నానని ఆమెకు తెలుసు. ఆమె కూడా నన్ను అంతగా ప్రేమిస్తోంది. చాలా లోతైన ప్రేమ. కాని నేను ఆ సంగతి బయటికి చెప్పలేదు. ఇప్పటికి ఎంతోకాలంగా ప్రేమించుకుంటున్నాము. అయితే బయటికి ఎవరూ చెప్పుకో లేదు. నేను ఆమెను అడగలేదు.

నేను ఇంటికి వెళ్ళిన తర్వాత దుస్తులు మార్చుకుంటూ ఆమె నాకిచ్చిన ఫ్యాన్‌లోని ఈక, తను వాళ్ళ అమ్మతో బండి లోనికి వెళ్ళేటప్పుడు నా చేతికిచ్చిన ఆమె బోగ్లౌసు. నా కండ్లు మూసుకొనకపోయినా ఆమెను చూడగలుగుతున్నాను. ఆమెతో కలిసి భోజనము చెయ్యటం, ఆమె తండ్రితో ఆమె డ్యాన్సు నా మనసులో నిండిపోయాయి.

అప్పుడు నేను చనిపోయిన నా తమ్మునితో కలిసి జీవిస్తున్నాను. వానికి ఈ డ్యాన్సులు, క్లబ్‌లు అసలు పడవు. రేపు ఎల్లుండి వ్రాయబోయే యూనివర్సిటి పరీక్షకి సిద్ధపడుతున్నాడు. వాని తల దిండులో దూర్చి నిద్రపోతున్నాడు. వాని తలమీద ప్రేమతో నిమిరాను. నా హృదయంలోని ఈ ఆనందం నిద్రపోతున్నవానికి తెలియదు కదా! అనుకొన్నాను.

శబ్దం చెయ్యకుండా మెట్లు ఎక్కి పైన నా గదికి వెళ్ళి పండుకున్నాను. ఇంట్లో పనివాడు భోజనము తెచ్చాడు. కాని అది తినలేని సంతోషంతో నా హృదయం నిండిపోయింది. ఎటుచూసినా లారెంకా కనబడుతున్నది. ఇటువంటి సంతోషం నా జీవితములో ముందెన్నడు ఎరుగను. నిద్రపోవాలంటే నిద్ర రావడంలేదు. గాలిలో తేలియాడినట్లుగా ఉన్నది. అదీకాక గది చాలా వేడిగా ఉన్నది. నా యూనిఫారం వేసుకోకుండా తొందరగా హాలులోనికి వెళ్ళి నా పైకోటు వేసుకొని ముందు వాకిలి తలుపు తీసుకొని వీధిలోనికి వచ్చాను.

రాత్రి నాలుగుగంటలు. అంటే తెల్లవారు నాలుగు గంటలకు నేను డ్యాన్సు హాలు వదిలాను నేను. అది మామూలు రాత్రే! మంచుబాగా కురుస్తుంది. కురిసిన మంచు కరుగుచున్నది. లెరింకా వాళ్ళ ఇళ్ళు వీధి చివరిలో ఉన్నది. పెరేడ్ గ్రౌండ్సుకు ఆనుకొని అవతలప్రక్కన ఆడపిల్లల హాస్టల్ ఉన్నది. ఖాళీగా ఉన్న చిన్న వీధి నుండి రాజమార్గంలోకి వచ్చాను. చాలామంది మనుష్యులు నడుస్తున్నారు. మంచువలన ఏదీ సరిగా కనపడదం లేదు. గుఱ్ఱాల మీద తిరిగేవారే ఎక్కువమంది.

నేను ఆ ఇంటి ప్రక్కన ఓ పెద్ద నల్లని గుంపుచూశాను. పైపుల, డ్రమ్ముల శబ్దం వినబడింది. అది చాలా భారంగా మ్రోగుతున్నాయి. అంత ఆహ్లాదకరంగా లేదు. ఇందాక డ్యాన్సు

హాలులో మధురమైన మ్యూజిక్ విన్నాను. అదేమయి ఉంటుంది అనుకున్నాను. నేను జారుతున్న పొలం మధ్యకి వచ్చాను. వంద అడుగులు నడిచాను. ఆ మంచులో చాలా నల్లని ఆకారాలు కనపించాయి. వారంతా సిపాయిలు.

ఎవరో ఓ మాసిపోయిన కోటు వేసుకొనిన వ్యక్తి నాతో నడుస్తున్నాడు. కలిశాడు. అతను నన్నుదాటి కొంతదూరం ముందుకు వెళ్ళి ఆగాడు. ఆ సిపాయిలు రెండు వరుసలలో ఎదురెదురుగా నిలచున్నారు. వారి తుపాకులు వారినంటి ఉన్నవి. డ్రమ్ములు బాధాకరమైన శబ్ధం చేస్తున్నవి.

నాప్రక్కన నిలుచున్న వ్యక్తిని చూసి అదేమిటి? అన్నాను. ఒక విదేశస్తుని ఇరగ కొడుతున్నారు అని కోపంగా అని ఆ చివరికి చూస్తున్నాడు. అటు చూచాను. ఒక వ్యక్తిని రెండు వైపులా కొడుతున్నారు. అతను త్వరగా నడుస్తూ నా వైపు వస్తున్నాడు. వారిద్దరి మధ్యన ఒక ఆఫీసరు ఓవరు కోటు వేసుకొని ఉన్నారు. వెనుక కొట్టినప్పుడు ముందుకు బోర్ల పడ్డాడు. లేపి నిలుచోబెట్టి ముందువైపు కొడితే వేనుకకుపడ్డాడు. ప్రక్కన నిటారుగా నిలుచుని నడుస్తున్నవాడు లెరింకా తండ్రి – మీసాలు ఉన్న మిలటరీ ఆఫీసరు.

తనను కొట్టినప్పుడెల్లా అతను కొట్టిన వానివైపు తిరిగి నాయనలారా! నాయందు కరుణ చూపండి అని బహు బాధగా దీనంగా అరుస్తున్నాడు. హృదయవిదారకంగా అరుస్తున్నాడు. ఆ నాయనలకు ఏమాత్రం జాలికలగటం లేదు. నా ముందు నిలుచున్న ఓ సిపాయి తన కర్ర పైకెత్తి బలంగా అతని తలమీద బాదాడు. అవతల నుండి మరియొక కర్ర అతని తలమీద పడింది. లెరింకా తండ్రి కొంచెం నడిచి అతని దగ్గరికి వచ్చి కోపంగా గాలి గట్టిగా పీల్చి ఆ సిపాయిని కోపంగా చూసి గట్టిగా కొట్టు అని చెప్పి నడిచాడు. ఆ గుంపు నా ముందుగా నడిచి వెళ్ళారు. వారి వెనకభాగం చూసి నాప్రక్కనున్న వ్యక్తి అయ్యో దేవుడా! అని అరిచాడు.

దెబ్బల వర్షం, ఆ దీనుడిమీద పడుతూనే ఉన్నాయి. ఆ ఆఫీసరు ఓ సిపాయి ఎదురుగా నిలబడ్డాడు. అతని నెలా కొట్టాలో నీకు నేర్పుతాను, నీవు కొడుతున్నావా? ఇతనిని బుజ్జగిస్తున్నావా? అని అరిచాడు. అలా చెప్పి తన బలమైన చేతిని పైకెత్తి బలహీనుడు రక్తంలేనివాడు భయపడి వణుకుతున్న సిపాయి మెడమీద తన కర్రతో బాదాడు. ఈ విధంగా కొట్టాలి అన్నాడు. కొత్త కర్రను తెండి అని అరుస్తూ తల చుట్టూ త్రిప్పుతూ నన్ను చూచాడు. నేనెవరో తనకి తెలియనట్లుగా ముఖం పెట్టి కోపంగా తల త్రిప్పుకొని వెళ్ళాడు.

నేను భరించలేని సిగ్గుతో కృంగిపోయాను. ఇప్పుడు నేనెటువైపు చూడాలో నాకు తెలియటం లేదు. నేనేదో హీనమయిన తప్పు చేస్తూ పట్టుపడిన వానివలె భావించాను. నా చూపు వాలిపోయింది. త్వరగా ఇంటికి వచ్చాను. రాత్రంతా ఆ డ్రమ్ములు నా చెవిలో మ్రోగుతూనే ఉన్నాయి. నాయనలారా! నన్ను కరుణించండి అన్న ఏడుపు, ఇలానా కొట్టేది? ఇలానా కొట్టేది? అనిన ఆఫీసరు మాటలు వినబడుతున్నాయి. నా శరీరం కృంగిపోయింది. ఒళ్ళంతా వేడిగా జ్వరము వచ్చినట్లు ఉన్నది. నేను ఇంటికి వచ్చేదారిలో చాలా సార్లు నిలచి ఆ హృదయవిదారకమైన దృశ్యం చూచాను. నన్ను దారిలోనే నేలను పడవేస్తుంది అనుకున్నాడు.

నేను ఇంటికి ఎలా చేరానో ఎలా పండుకున్నానో నాకు తెలియదు. అయితే నేను నిద్రపోయే సమయానికి ఇందాక చూసిన దృశ్యము మరలా నా ముందు నిలుచుండి నేను లేచి నిలుచున్నాను. ఆ ఆఫీసరుకు ఏమి తెలుసో అది నాకు తెలియదు. నాకు తెలిస్తే ఇంత వేదన ఉండదేమో అనుకొన్నాను. నేను ఎంత ఆలోచించినా ఆ ఆఫీసరుకు తెలిసినది నాకు తెలియలేదు. నాకు నిద్రరాలేదు. ఒక స్నేహితుని పిలచి త్రాగుతూనే రాత్రి వరకు గడిపారు. నేను చూసిన ఆదృశ్యము దుర్మార్గమైనది అనుకొంటున్నానా? కాదు, నేనెన్నడు ఇందులోని యదార్థత కనుక్కోలేక పోయాను. తర్వాత నేను మిలటరీలో కాని సివిల్ లోకాని ఉద్యోగం చెయ్యలేననే నిర్ణయానికి వచ్చాను.

'ఔను! నువ్వెంత పనికిమాలిన వాడివయ్యానో మాకు తెలుసు. ఒకవేళ ఆ సంగతులు చూచిన వారెవరయినా నీలాగ అయ్యేవాళ్ళు ఎందరు?' అని రమేష్ అడిగాడు.

'అదంతా అనవసరం' అన్నాడు ఇవాన్.

'అది సరే! నీప్రేమ వ్యవహారము ఏమయింది?' అని అడిగాడు మావాడు.

'నా ప్రేమా! ఆ రోజునుండి ఏది నీరసించిపోయింది. ఎప్పుడయినా ఆమె ప్రేమగా మృదువుగా కండ్లలో మెరుపుతో నవ్వితే వెంటనే పెరేడ్ గ్రౌండ్‌లోని వాళ్ళ నాన్న గుర్తుకు వస్తాడు. వెంటనే నాకు హృదయవిదారకమైన ఆ సన్నివేశం గుర్తుకు వస్తుంది. అందుకని ఆమెను చూడటం తగ్గించాను. ఆ విధంగా నా ప్రేమ చల్లారిపోయింది. అవును అటువంటి సన్నివేశములు సంభవించి మన జీవితనాన్ని నీరుగార్చుతాయి. ఒక మనిషి జీవితం పూర్తిగా మలుపు తిరుగుతుంది అన్నాను.

సీరియల్

# వాక్యంలోని వనితలు

3

- శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు

**హవ్వ :-** ఆదిలో దేవుడు భూమ్యాకాశములను సృజించాడు. అంతేకాదు సూర్యుడు - చంద్రుడూ, జంతువులూ - పక్షులు, చెట్లూ - చేపలు కూడా సృష్టించాడు. వీటన్నిటినీ ఏలడానికి నరులనూ సృష్టించాడు. దేవుడు తన పోలిక చొప్పున తన స్వరూపమందు నరుని సృజించాడు. (ఆది 1:27) నరుడు ఒంటరిగా ఉండడం మంచిది కాదని, వానికి సాటియైన సహాయంగా (2:18) స్త్రీని సృష్టించాడు. అతనికి గాఢనిద్ర కలుగజేసి అతని ప్రక్కటెముకలలో ఒకటి తీసి దానిని స్త్రీగా నిర్మించాడు.

ఇది నరునిలో నుండి తీయబడింది గనుక "నారి" అనబడుతుందని మొదటి నరుడు అన్నాడు. అతని పేరు ఆదాము. ఆ తరువాత ఆమెకు "హవ్వ" అని పేరు పెట్టాడు. ఎందుకంటే భూమి మీదనున్న జీవము గల ప్రతివానికి ఆమె తల్లి!

భూమిమీద మొట్టమొదట జీవించిన పురుషుడు - ఆదాము!

భూమి మీద మొదటి స్త్రీ - హవ్వ!!

వీరిద్దరికి దేవుడు ముందుగానే వసతులు ఏర్పరిచాడు. పగలూ, రాత్రి, సూర్యుడు, చంద్రుడు, సముద్రాలు, నదులూ, చక్కని దృశ్యాలు, చల్లని గాలులూ, సంధ్యా సమయాలూ, ఉషోదయాలు, ఒకటేమిటి ఆనందాలూ, సంతోషాలు, సుఖాలు ఇలాంటివే తప్ప మరొకటి ఎరుగని ప్రపంచం అది! దుఃఖము, వేదన, కష్టాలు, కన్నీళ్ళు, సమస్యలు, అవసరాలు, అవేవి ఉండవక్కడ! అసలు అవంటే ఏంటో కూడా తెలియదు.

అలాంటి అందమైన ప్రపంచంలో ఏదేను తోట ఒకటి నిర్మించి అందులో వారిని ఉండమన్నాడు. తోటనిండా పచ్చని వృక్షాలు మధురమైన ఫలాలు, కావలసినన్ని తినొచ్చు! సంధ్యా సమయంలో చల్లపూట దేవుడు వారి దగ్గరకు వచ్చి వారితో కలసి సంతోషించే సమయం ఎంత ఆనందకరమైనది! దానిని వర్ణించడం ఎవరి తరం!! ఇంతటి అందాలూ, ఆనందాలు వారిద్దరూ కలిసి పంచుకున్నారు. హక్కులు, అధికారాలు వారే అనుభవించారు.

ఇలాంటి అందమైన, ఆనందమైన పరిస్థితులు దేవుడు వారిద్దరికీ - పురుషునికి, స్త్రీకి సమానంగానే ఇచ్చాడు. స్త్రీకి తక్కువా లేదు, పురుషునికి ఎక్కువా లేదు. తమ సృష్టికర్త దేవునితో సంబంధ బాంధవ్యాలు ఇద్దరికి సమానమే! స్త్రీకి పురుషునిపై అధికారము లేదు, పురుషునికి స్త్రీపై హక్కు లేదు. ఇలాంటి నిష్కల్మషమైన, నిర్దోషమైన, నిష్కపటమైన, అందమైన, ఆనంద మయమైన జీవితాల్లోకి యుక్తిగల సర్పం ప్రవేశించింది.

"ఇది నిజమా?" అంటూ హవ్వతో సంభాషణ మొదలుపెట్టింది. దేని చెట్ల ఫలములనైనను తినకూడదని దేవుడు చెప్పాడా? అని అడిగింది. నిజమూ! అని, నిష్కపటము మాత్రమే తెలిసిన హవ్వ అమాయకంగా ఉన్నదున్నట్లే అంతా చెప్పింది. తోట చెట్ల ఫలాలన్నిటిని తినవచ్చునుగాని తోట మధ్యనున్న చెట్ల ఫలములు తింటే మాత్రం నిశ్చయంగా చచ్చిపోతారని దేవుడు చెప్పాడు అనగానే, సర్పము - మీరు చావనే చావరు గాని మీ కన్నులు తెరువబడి, మంచి చెడ్డలు తెలుసుకొని దేవతల్లాగా ఉంటారని దేవునికి తెలుసు. అందుకే తినొద్దని మీకు చెప్పాడు అనగానే హవ్వకు ఆశ పుట్టింది. నిజంగానే ఆమె కన్నులకు ఆ చెట్టు చాల రమ్యంగా దాని పండ్లు చాలా ఆకర్షణీయంగా కనబడ్డాయి. అందుకే కొన్ని పళ్ళు తను తినడమే కాక తన భర్తకూ ఇచ్చింది. అతడు కూడా తినేశాడు. ఇకనేం! సమస్యలు మొదలైపోయాయి. ఆనందాల మనస్సులలో ఆవేదనలు ప్రారంభమయ్యాయి.

ఏదైనాగాని, ప్రశాంత వాతావరణంలో పరిస్థితులు మారిపోవడానికి కారణం "హవ్వ" అదే, స్త్రీ! ఆనందాల నిలయం అల్లకల్లోలమయింది. నెమ్మది లేకుండాపోయింది. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలము తిని దిగంబరులమని కూడా తెలుసుకున్నారు.

మామూలుగా చల్లపూట దేవుడు ఏదెను వనంలోకి వచ్చాడు. ఆయన రాకను గమనించగానే పట్టలేని సంతోషముతో ఎదుర్కొనే ఆదాము, హవ్వ ఇప్పుడు భయపడి దాగుకోవడానికి స్థలం వెదుక్కోవలసి వచ్చింది. నీవు తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని దేవుడు వారితో చెప్పినట్టు నిజంగానే వారు

ఆత్మీయంగా చచ్చిపోయారు. అందుకే ఇప్పుడు దేవునితో సంబంధ సహవాసాలు తెగిపోయాయి. బాధ్యతలూ, బరువులూ అన్నీ మీద పడిపోయాయి.

ఆయన ఇచ్చిన శాపాల భారం మోసుకొంటూ తమకు అత్యంత ప్రియమైన నివాసస్థలం ఏదెనుతోటను విడిచి వెళ్ళారు. తమ బతుకుతెరువును వారు వెదుక్కోవలసి వచ్చింది. "నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు" అనే శాపకారణంగా తన ఆహారంకొరకు శ్రమపడాల్సి వచ్చింది. "నీవు వేదనతో పిల్లలను కందువు" అనేది స్త్రీకి శాపం. హవ్వ కొన్నాళ్ళకు గర్భవతియై కుమారుని కనింది. తన శాపకారణంగా భయంకర మైన వేదనతో బిడ్డను కనినా, దేవునికి విరోధంగా పాపంచేసాననే పశ్చాత్తాపం ఆమెలో కలిగిందో ఏమో, తన వలనే ఆదాము చెమట కారుస్తూ శ్రమ పడుతున్నాడని బాధ కలిగిందేమో కూడా! అందుకే తనకు కుమారుడు పుట్టినపుడు "యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నానని దేవుని కొనియాడింది. అప్పటివరకు దేవుని ఆజ్ఞను మీరి తను చేసిన తప్పుకు కుమిలి పోతూవున్న హవ్వ ఇప్పుడు తనకు "దేవుని దయ" తన మీద కలిగినందుకు సంతోషించింది. తనకు కలిగిన శాపపు వేదన మరచిపోయింది. అలాగే మరొకసారి గర్భవతియై హేబెలుకు జన్మనిచ్చింది. ఇద్దరు కుమారులతో ఆనందించబోయిన ఆమెకు విఘాతం కలిగింది. దేవునికి బలులు అర్పించినపుడు హేబెలు అర్పణ అంగీకరించబడింది. కయీను అర్పణ తిరస్కరించ బడింది. అందుకే కయీనుకి కోపం వచ్చి హేబెలును చంపే సాడు. కయీను శాపగ్రస్తుడయ్యాడు. మరికొంతకాలానికి హవ్వకు మళ్ళీ ఒక కుమారుడు పుట్టాడు. అప్పుడు కూడా హవ్వ దేవుని దయను మరచిపోలేదు. హేబెలుకు బదులుగా దేవుడు నాకు మరియొక కుమారుని ఇచ్చాడని అతనికి షేతు అని పేరు పెట్టింది. షేతుకు కూడా కుమారుడు పుట్టాడు. అతనికి ఎనోషు అని పేరు పెట్టారు. అప్పుడే యెహోవా నామమున ప్రార్థన చేయడం ప్రారంభమైంది.

దేవుని స్వరూపమందు ఆయన పోలిక చొప్పున స్త్రీని గాను పురుషునిగాను సృజించాడు. (ఆది 1:27) ఆదాముకు సాటియైన సహాయంగా ఆమెను చేసాడు (2:21) అందమైన ప్రపంచంలో ఆనందకర పరిస్థితులను కలిగించి ఆదాముతో పాటుగ ఆమెకు కూడా ఇచ్చాడు. దేవుని సహవాసమూ ఆమెకు సమానంగానే దొరికింది. అన్నీ ఆనందంగా అనుభవిస్తున్న ఆమె తప్పటడుగు వేసింది. ఆయన శాపానికి గురయింది. తనతో పాటు తన భర్తకూ శాపాన్ని తెచ్చింది. ఆనందాలనిలయం సమస్యల వలయంగా మారింది. దీనంతటికి కారణం హవ్వ అని ఇప్పటికీ ప్రపంచం ఆమెను తప్పుపడుతుంది. నిజమే "సర్పం తన కుయుక్తిచేత హవ్వను మోసపరచింది. అందుకే మనస్సులు చెరుపబడి క్రీస్తు యెడలనున్న సరళత నుండి పవిత్రత నుండి తప్పిపోవునేమో" అని అపోస్థలుడైన పౌలు కూడా భయపడుతున్నాడు (2కొరింథి 11:3) ఆదాము మోసపరచ బడలేదుగాని హవ్వ మోసపరచబడి అపరాధములో పడెను (2తిమోతి 2:14) అంటాడు. స్వస్తబుద్ధి కలిగి విశ్వాస ప్రేమ పరిశుద్ధతల యందు నిలకడగా ఉండాలని పౌలు కోరుతున్నాడు. (15వ) అసలు సహాయంగా ఆదాము ప్రక్కన హవ్వను నిలబెట్టే వరకు తను సృష్టించిన ప్రపంచం మీద సంపూర్ణ ఆధిపత్యం ఆదాముకు దేవుడు ఇవ్వనేలేదు. అందుకే తప్పంతా హవ్వ చేసిందని మనమేదో నిష్కల్మషంగా వుండగలమని అనుకొని జాగ్రత్తగా వుండక, ముందు మనల్ని మనం జాగ్రత్త పరచు కోవడం ముఖ్యం. హవ్వను చూచి మంచి పాఠం నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆమె అమాయకంగా తప్పుచేసినా మనం అంతా తెలిసివుండీ తప్పు చేయడం మరింకెంత తప్పు? ఆలోచించవలసిందే! హవ్వకు దేవుని శాపం కలుగగానే ఆయన దయకోసం ఎంత కనిపెట్టింది? శపించిన దేవునిపై కోపం ఉంచుకోకుండా చిన్నబిడ్డ మనస్తత్వంతో ఆయన దయను వెదకింది. ఆయన శాపఫలితంగా కలిగిన "మిక్కిలి హెచ్చించ బడిన గర్భవేదనతో" (ఆది 3:16) కయీనును కని యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నానని (4:11) అంటుంది. షేతును కనినపుడు కూడా కయీను చంపిన హేబెలుకు ప్రతిగా దేవుడు దయచేసెనని (4:25) చెప్పింది. ఆ తరువాత ఇంకా హవ్వ కుమారులను కుమార్తెలను కనినట్టు చూస్తున్నాము.

హవ్వ తప్పు చేసినా వెంటనే తెలుసుకొని ఆయన ఇచ్చిన శాపాన్ని మౌనంగా భరిస్తూ దేవుని దయకొరకు కనిపెట్టినట్లు ఆయన పాదాల చెంతకు త్వరపడి తిరిగిరావడం మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం!!

# సువార్తలలోని యేసు కథ

ఎప్పుడో మూడున్నర సంవత్సరాల క్రితం నడుస్తున్న యేసువైపు చూచి ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని బాప్తీస్మమిచ్చే యోహాను తన శిష్యులలో ఇద్దరికి చెప్పాడు. చెప్పిన యోహాను ఇప్పుడు లేడు. ఆ శిష్యులిద్దరు యేసును వెంబడి నడుస్తున్నాడు. యేసు నడుస్తూనే ఉన్నాడు. ఈ మూడు సంవత్సరాలలో ఎన్నో వందల వేల మైళ్ళు ఆయన నడిచాడు. ఆయన ఎక్కడికయినా వెళ్ళాలనుకుంటే హేరోదు గృహనిర్వాహకుని భార్య అయిన యోహన్న ఆయన ప్రక్కనే ఉన్నది. ఓ రథం తెప్పించు అంటే రథం వస్తుంది – ఆయన ప్రయాణానికి. కాని ఆయన నడిచే వెళ్తున్నాడు. ఆయనకు ఆకలి వేసింది. చాలాసార్లు ఆయన ఆయన శిష్యులు ఆకలి గొన్నారు. ఆయన అద్భుతకార్యము చేసి ఆహారం సంపాదించుకోలేదు. కాని వేలమంది ఆకలి తీర్చుకోవడానికి అద్భుతాలు చేసాడు. ఆయన – యేసు!

ఇప్పుడు తనున్న ప్రదేశమునుండి యెరూషలేము వైపుగా యెరికో వైపుగా నడుస్తున్నాడు. సమరయుల గ్రామము గలిలయ గ్రామముల మధ్యలో ఉన్న రహదారిలో ఉన్నాడు. అల్లంత దూరంలో ఊరిబయట కూర్చుని ఉన్న పదిమంది కుష్టురోగులు లేచి నిలబడ్డారు. అందరు ఒకే అరుపు – పిలుపు – "యేసుప్రభువా! మమ్మును కరుణింపుము" అని దూరములో ఉండి అరుస్తున్నారు. దగ్గరకు వస్తే యేసు ఏమి అనడు. కాని యేసుప్రక్కన నడుస్తున్న వారిలో పరిసయ్యులు ఉన్నారు. వారికి భయపడి యేసు దగ్గరకు వారు రాలేదు. అరుస్తున్నారు.

"మీరు వెళ్ళి మిమ్మును యాజకులకు కనపరచుకొనుడి" అన్నాడు. అంటే మీరు యాజకుల దగ్గరకు వెళ్ళేటప్పటికి మీరు స్వస్థపరచబడుతారని అర్ధం. ఆ తర్వాత యాజకులవారితో చాలా తతంగము ఉన్నది. స్వస్థత నొందిన కుష్టువ్యాధిగ్రస్తుని యాజకుడు పాళెము వెలుపలికి తీసుకొని పోయి పరీక్షిస్తాడు. యాజకుని వద్దకు పవిత్రతనొందగోరువాడు రెండు పవిత్రపక్షులను, దేవదారుకర్రను రక్తవర్ణముగల నూలును, హిస్సోపును తీసుకొనిరావాలి. అప్పుడు పారుచున్న నీటిపైన మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని చంపనాజ్ఞాపిస్తాడు. సజీవమైన పక్షిని, ఆ దేవదారు కర్రను, రక్తవర్ణముగల నూలును, హిస్సోపును తీసుకొని పారుచున్న నీటిపైన చంపిన పక్షి రక్తములో వాటిని, నజీవమైన పక్షిని ముంచి కుష్టుబాగయిన వానిమీద ఏడుమారులు ప్రోక్షించి వాడు పవిత్రుడని నిర్ణయించి పక్షిని ఎగిరిపోనిస్తాడు.

అప్పుడు స్వస్థత నొందినవాడు తన బట్టలు ఉతుకుకొని శరీరము మీద వెంట్రుకలన్ని గొరుగుకొని నీళ్ళలో స్నానము చేసి శుద్ధుడవుతాడు. తర్వాత అతను పాళెములోనికివచ్చి ఏడుదినములు గుడారము వెలుపల నివశించాలి. ఏడవనాడు తన వెంట్రుకలన్నిటిని తల, గడ్డము, కనుబొమ్మలు గొరుగుకొని స్నానముచేసి శుద్ధుడవుతాడు.

ఎనిమిదవ దినమున నిర్దోషమైన రెండు మగ గొఱ్ఱెపిల్లలను ఏ కళంకములేని రెండు ఏడాది ఆడు గొఱ్ఱెపిల్లలను, నైవేద్యముకై నూనె కలిపిన గోధుమపిండిని, నూనెను తీసుకొని రావలెను. వాటితోటి ఆలయవాకిలి దగ్గరకు రావాలి. అక్కడ వాటిని బలియిచ్చిన తర్వాత ఆ రక్తములో కొంచెం తీసి కుడి చెవి కొనమీద, కుడి చేతి బొటనవేలిమీద యాజకుడు చమురుతాడు. మిగిలిన పశువులతో కూడా ఈ విధమైన దహనబలి కార్యక్రమము చాలా ఉన్నది. ఇవన్ని చేసిన తరువాతనే కుష్టురోగి పవిత్రుడై జనజీవనములో ప్రవేశిస్తాడు.

పదిమంది కుష్టురోగులు యేసునందు విశ్వాసము ఉంచారు. గబగబ వారి ఊర్లలో ఉన్న యాజకులను కలుసుకోవడానికి నడుస్తున్నారు. ఆకస్మికముగా వారి శ్వాస మారిపోయింది. గుండెల నిండా గాలివస్తోంది. శరీరం తేలిక అయింది. శరీరం మీద మచ్చలు మాయమయ్యాయి. వ్రేళ్ళు పోయిన వారి వ్రేళ్ళు తిరిగివచ్చాయి. అందరు పెద్దపెద్దగా అరుస్తూ సంతోషంగా వారి నడకను వేగం పెంచారు.

అందరి ముఖాలు వెలిగిపోతున్నాయి.

వారందరిలో ఒకడు మాత్రం ఆగాడు. పూర్వం కుష్టు రాకముందు యూదులు సమరయులతో మాట్లాడరు. వారు నివశించే గ్రామాలలో ప్రవేశించరు. గలిలయులు యెరూషలేము రావాలన్నా, యూదయ నుండి గలిలయకు వెళ్ళాలన్నా మధ్యలో ఉన్న సమరయదేశములో గుండా ప్రయాణం చెయ్యకుండా యోర్దాను నదీలోయలోకి ప్రవేశించి సమరయ ప్రాంతము దాటిన తర్వాత పైకి వస్తారు. కుష్టువ్యాధికి జాతిబేధం లేదు. అందువలన ఆ వ్యాధి సోకిన వారందరు ఒక చోటనే జీవిస్తారు.

ఇప్పుడు ఈ పదిమంది కుష్టురోగులతో ఒక సమరయుడు ఉన్నాడు. వ్యాధితో అందరితో కలిశాడు. ఇప్పుడు వ్యాధి బాగయినది కనుక మరలా వేరైపోతున్నాడా? ఆగిన సమరయుని వైపు చూచారు. 'రా! పోదాము' అన్నారు.

'మనం ముందు యేసుప్రభువు దగ్గరకు వెళ్దాము' అన్నాడు. 'ఎందుకు?' అన్నారు. 'ముందు ఆయనకు మొక్కి కృతజ్ఞత తెలుపుకోవాలి' అన్నాడు. 'ఆయన యాజకుల దగ్గరకు వెళ్ళమన్నాడు కదా! యాజకుల దగ్గరకు వెళ్దాము' అన్నారు. 'కాదు, ముందు యేసు దగ్గరకు వెళ్దాము' అన్నాడు. 'సరే నువ్వు వెళ్ళు, ముందు శుద్ధిపొంది తర్వాత ఆయనను చూడవచ్చు' అని తొమ్మిదిమంది ఎవరి ఊర్లకు వారు వెళ్ళారు.

సమరయుడు పెద్దగా దేవుని స్తుతిస్తూ యేసును కలసినచోటుకు వచ్చాడు. ఇంతకుముందు ఆయన దగ్గరకు రావడానికి వీలులేని వ్యాధి, ఇప్పుడు తన వ్యాధిని యేసు ప్రభువే శుద్ధిచేసి లోకం మరచిన తనను మనిషిగా చేశాడు. పెద్దగా దేవుని స్తుతిస్తూ అరుస్తున్న సమరయుని యేసు వెంబడి ఉన్న జనం చూశారు. వచ్చిన తను యేసు పాదాల వద్ద సాష్టాంగపడ్డాడు. వందనములు చెప్పాడు. యేసు తలెత్తి చూశాడు – ఒక్కడే వచ్చాడు.

'పదిమంది శుద్ధులైరి కదా! ఆ తొమ్మిదిమంది ఎక్కడ?' అని తన ప్రక్కన నిలుచున్న పరిసయ్యులను చూస్తూ 'ఈ అన్యుడు తప్ప దేవుని మహిమ పరచుటకు తిరిగి వచ్చిన వాడెవడు అగుపడలేదా?' అని ఆ సమరయునితో 'నీవు లేచి పొమ్ము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను' అని అన్నాడు.

అల్ఫయి కుమారుడైన యాకోబు ప్రక్కనున్న లెబ్బయితో 'నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను అన్నాడే! మరి ఆ తొమ్మిదిమంది కూడా స్వస్థపరచబడ్డారు కదా!' అన్నాడు చిన్నగా.

'వారికి శరీర స్వస్థత వచ్చింది. తర్వాత మరలా అస్వస్థతలు వస్తాయి. కాని ఈ పరిసయ్యుని స్వస్థత స్థిరమైనది. ఆత్మీయమైనది. ఇక శరీర సంబంధమైన, ఆత్మ సంబంధమైన అన్ని రోగాలను అడ్డుకుంటుంది' అన్నాడు.

అక్కడనుండి కదలి యూదయగ్రామము మీదుగా నడుస్తున్నారు. కృతజ్ఞత కలిగిన సమరయుని యేసుప్రభువు మెచ్చుకోవడం పరిసయ్యులకు కష్టంగా ఉంది. మౌనంగా నడుస్తున్నారు. 'దేవుని రాజ్యము ఎప్పుడు వస్తుంది?' అని వారిలో ఒక యువకుడు ఆయనను అడిగాడు. యూదులు – మెస్సయ్య రాక గొప్ప ఆర్భాటముతోను హంగామాతోను వస్తుందని, యూదులకు దావీదు కాలంనాటి హోదా వస్తుందని చెబుతారు.

'దేవుని రాజ్యము ఎన్నడును ప్రత్యక్షంగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది. గనుక ఇదిగో ఇక్కడని, అదిగో అక్కడని చెప్ప వీలుపడద'ని చెప్పాడు. మరలా శిష్యులవైపు తిరిగి 'ఎందుకంటే మనుష్య కుమారుడు తిరిగి వచ్చినపుడు ఆకాశంలోని ఈ చివరి నుండి ఆ చివరివరకు మెరిసే మెరుపులాగా ఉంటాడు. కాని దానికి ముందు ఆయన ఎన్నో కష్టాలు అనుభవించాలి. ఈ తరం వారితో తృణీకరించబడాలి. నోవహు కాలంలో జరిగిన విధంగా మనుష్యకుమారుని కాలంలో కూడ జరుగుతుంది. నోవహు దానిలో ప్రవేశించేదాక ప్రజలు తింటూ, తాగుతూ, వివాహాలు చేస్తూ వివాహాలు చేసుకుంటూ గడిపారు. నోవహు ఓడలో ప్రవేశించాక వరదలురాగా మిగిలినవాళ్ళంతా నాశనమయ్యారు' అన్నాడు. తర్వాత పరిసయ్యుల వైపు చూస్తూ లోతు కాలంలో కూడా అదే విధంగా జరిగింది. ప్రజలు తింటూ, త్రాగుతూ, అమ్ముతూ, కొంటూ, పొలాలు సాగుచేస్తూ, ఇల్లు కడుతూ జీవించారు.

# North East West South వార్తలు

## 'హన్నాకృప' 12వ వార్షికోత్సవం

'హన్నాకృప' క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రిక 12వ వార్షికోత్సవము ఒంగోలులోని క్లౌపేట, కృపాదానం వీధి, చర్చ్ ఆఫ్ ది లార్డ్ ఆవరణములో జరిగినది. ఈ సందర్భంగా ఇప్పటికి ఇరవై ఒక్క క్రైస్తవ నవలలు వ్రాసిన పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర గారు రచించిన **'అద్భుత సజీవ సాక్ష్యాలు'**, **'ప్రయాణంలో మజిలీ'** పుస్తకాలను **'స్వర్ణదీపిక'** ప్రధాన సంపాదకులు శ్రీ శివాజిరాజు గారు రచయిత కృషిని ప్రశంసిస్తూ ఆవిష్కరించారు.

ఆగష్టు 17వ తేది భారతావనిలో సేవ చేసిన ప్రఖ్యాత క్రైస్తవ మిషనరీ విలియం కేరి 250వ జన్మదినం కావడం విశేషం. తెలుగు, బెంగాలీ, సంస్కృతాది బహు భాషా కోవిదుడు బైబిల్‌ను 39 భాషల్లో అనువదించిన మహనీయుడు సంఘసంస్కర్త అని – కవి, రచయిత డా॥ కొండెపోగు బి. డేవిడ్ లివింగ్‌స్టన్ గారు కొనియాడారు.

ఈ సభలో **www.online telugu bible.net** ను ప్రారంభించారు. ఇందుకై రెండు సంవత్సరాలు కష్టపడి తెలుగు బైబిలును మొదటిసారిగా ఆన్‌లైన్‌లో పెట్టుటకు కృషిచేసిన శ్రీ కొడవటికంటి ఇమ్మానుయేల్ రాజేంద్ర గారిని వార్షికోత్సవసభ ఘనంగా సన్మానించారు. అత్యంత ఆహ్లాదకరంగా జరిగిన హన్నాకృప 12వ వార్షికోత్సవ సభలో రెవ.డా. కొడవటికంటి జోసఫ్ గారు, హోమ్ మిషనరీ గారైన రెవ.పులుకూరి అబ్రహాం గారు, శ్రీ ముక్కు బాలకృష్ణా రెడ్డి గారు, శ్రీ కట్టా రాజ్ వినయ్‌కుమార్‌గారు మొదలగు ప్రముఖులు పాల్గొని పత్రికపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

రెవ.డా.కొడవటికంటి డానియేల్ రాజేంద్రగారి ప్రార్ధనా ఆశీర్వాదములతో సభ ముగిసినది.

## కర్ణాటక పాస్టర్‌పై దాడి - జైలుకు తరలింపు

**ముథోల్ కర్ణాటక, ఆగష్టు 21 :-** కర్ణాటక రాష్ట్రం మరొకసారి క్రైస్తవులపై దాడికి తెరదీసింది. విద్యామంత్రి 'భగవద్గీత' చదవనివారు దేశంలోనె ఉండకూడదని కోలార్‌లో వెల్లడించినది యావత్ భారతావనికి విధితమే! అటువంటి పరిస్థితులలో క్రైస్తవులపై మరొకసారి హిందూమత అతివాద సంస్థయైన భజరంగ్‌దళ కార్యకర్తలు షడ్రక్ అనే పాస్టర్‌పై దాడిచేశారు.

వివరాలు పరిశీలిస్తే భాగల్‌కోట్ జిల్లాలోని ముథోల్ గ్రామంలో నివశించే సంగప్ప హోసమణి షడ్రక్ (28) పాస్టరుగా ఎనిమిది సంవత్సరాల నుండి నివశిస్తున్నాడు. ముథోల్ గ్రామానికి సమీపంలోని రోహి గ్రామంలో యల్లప్ప ఇంట్లో ఆదివారం జరిగే కూడికలు ఎప్పటిలాగా జరుగుతుండగా 21వ తేది ఆదివారం 11:30 ప్రాంతంలో 20 మంది సభ్యులున్న తీవ్రవాదుల గుంపు దాడిచేసి పాస్టరుపై దాడిచేసారు. ఆ దాడితో పాస్టరుకు తీవ్రగాయాలయ్యాయి. దోహి గ్రామం నుండి 'కట్టె' అనే గ్రామానికి పాస్టరును తీసుకెళ్ళి అక్కడ ఒక చెట్టుకు బంధించి లోకపూర పోలీస్ స్టేషన్‌లో ఈ తీవ్రవాదులు పాస్టర్‌పై తప్పుడు కేసు పెట్టారు.

ఇన్‌స్పెక్టర్ చౌదరి ఈ అతివాదులకు సలాం పాస్టర్‌ని కొంతమంది విశ్వాసులను పోలీస్ స్టేషన్‌లో నిర్భందించాడు. జి.సి.ఐ.సి. సంస్థ పాస్టర్ విడుదలకై ఎన్ని ప్రయత్నాలు చేసిన హిందూమత ప్రభుత్వం విడుదల చేయలేదు. రాత్రి తొమ్మిది గంటలకు పాస్టర్ షడ్రక్‌ను జడ్జిముందు హాజరు పరచగా నాన్ బెయిలబుల్ నేరారోపన మీద జముల్‌కోట సబ్ జైలుకు తరలించారు.

## అబోటాబాద్ (పాకిస్తాన్)లో క్రైస్తవులపై దాడి

**అబోటాబాద్, పాకిస్తాన్, ఆగష్టు 12 :** ఆల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ దాగిన అబోటాబాద్‌లోని ఓపార్కులో క్రైస్తవులపై దాడిచేసారు. ఆగష్టు 12వ తేది శుక్రవారం నాడు జీసస్ సినిమాచూస్తున్న వారిపై ఇస్లామిక్ తీవ్రవాదులు గుంపుగావచ్చి దాడిచేశారు.